honeybee.org
Vol-9 Issue-4

సంపుటి 9 సంచిక 4 మే - జూన్ 2021

# పల్లెసృజన

www.pallesrujana.org

## గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక








Extralongearheads of *Sulkhaniyabajra*





# ప్రశాంతతకి నిజమైన నిర్వచనం




పూర్వం ఒక రాజుగారు ఏ చిత్రకారుడైతే "ప్రశాంతతని" ప్రతిబింభిస్తూ చిత్రం గీస్తాడో అతనికి మంచి బహుమానం ఇస్తానని ప్రకటించాడు. చాలామంది ప్రశిద్ధ చిత్రకారులు తమ ఉత్తమమైన చిత్రాలని పోటీకి పంపారు. రాజుగారికి చేరిన కళాఖండాలలో ఒకదానిలో నిశ్చలమైన సరస్సు, దానిలో మంచుతో కప్పబడివున్న పర్వతాల ప్రతిబింబం, పైన దూదిపింజల లాంటి మేఘాలు చాలా అందమైన చిత్రం. చిత్రాలన్నిటినీ చూసిన చాలామంది ఈ చిత్రానికి తప్పనిసరిగా బహుమానం వస్తుంది అనుకున్నారు.

కానీ రాజుగారు బహుమానం పొందిన చిత్రం ప్రకటించగానే అందరూ అవాక్కయ్యారు. బహుమతి పొందిన చిత్రాలలో కూడా పర్వతాలున్నాయి. కానీ ఎగుడు దిగుడు రాళ్ళతో నున్నగా లేకుండా ఉండి, జీవం లేకుండా బోసిపోయినట్లున్నాయి. ఆకాశం కూడా నిప్పులు చెరుగుతున్నట్లు కోపంగా ఉన్నట్లుంది. మెరుపులు మెరుస్తున్నాయి. ఎక్కడ ప్రశాంతత అన్నది కనపడటం లేదా చిత్రంలో. ఆ చిత్రకారుడు పొరపాటున పోటీకి పంపించారేమో అనుకొన్నారు అందరూ. ఎందుకంటే ఆ చిత్రంలో ఉండే ప్రశాంతతకు బదులుగా తుఫాను వాతావరణం ఉంది. కానీ చిత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించిన వారికి ఆ ఎగుడుదిగుడు పాషాణాల పగుళ్ళలో ఒక చిన్న చెట్టు పొద పెరుగుతోంది. ఆ పొదలో ఒక తల్లి పక్షి తనకై గూడు కట్టుకొని ఉంది. బైట అంతా భయంకర వాతావరణం ఉన్నా ఆ పక్షి తన గూటిలో ప్రశాంతంగా కూర్చుని ఉంది.

ప్రశాంతత అంటే ప్రమాదాలు లేని నిశ్శబ్ద వాతావరణంలో ఉండటం కాదు. మన చుట్టూ ఎంత భయానక వాతావరణం వున్నా మన మనస్సుని శాంతంగా ఉంచుకోవటం. ప్రశాంతత అన్నది ఒక మానసిక స్థితి కానీ చుటూ ఉండే పరిస్థితులు కాదు. ఆ తల్లి పక్షి తన చుట్టూ ఎంత భయంకర పరిస్థితులు ఉన్నా తన మనస్సుని ప్రశాంతంగా ఉంచుకోవటం అన్నది నిజమైన ప్రశాంతతకి నిదర్శనం.

**– హనీబీ 30(2) ఏప్రిల్ – జూన్ 2019**

Vol-9, Issue - 4 May - June 2021

# పల్లెసృజన

సంపుటి-9 సంచిక - 4 మే - జూన్ 2021

పల్లెసృజన, 102, వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్– 500 094.
ఫోన్ : 040–27111959, 98660 01678
E-mail : president@pallesrujana.org,
Visit :www.pallesrujana.org

## సంపాదకవర్గం

ప్రధాన సంపాదకులు :
**బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం**

సంపాదకులు :
**జమ్ములమడక శశిమోహన్**

ఉప సంపాదకులు :
**పల్లె వీర రాఘవ రెడ్డి**

సలహాదారులు :
**ప్రొ. అనిల్ గుప్త**
**పి. చంద్రకాంత్ శర్మ**
**జాగర్లమూడి దుర్గాప్రసాద్**
**జమ్ములమడక శ్రీకర్**
**కల్పనా శాస్త్రి**

కార్టూన్స్ : **వెంకట్**

డిజైనింగ్ & ప్రింటింగ్ :
**నరేంద్ర గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 81257 99904,
E-mail :
narendragrafixhyd@gmail.com

**Rs. 1,000/-
for 5 years Subscription**


## విషయ సూచిక



'కరోనా'ను తరిమి కొట్టిన తెలంగాణ గ్రామం "సుక్కలతీర్థ" 4


జాతీయ బహుమతి పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు 18

'కరోనా' మహమ్మారిపై సాంప్రదాయ విజయాలు 6


ఇతర రాష్ట్రాల పల్లె జ్ఞానం 21



10వ ద్వైవార్షిక పోటీ విజేతలు 9


సురపాలుని వృక్షాయుర్వేదం 25

అధిక దిగుబడినిచ్చే కంది 'రిచా–2000' 12


రెక్కల పురుగులను అంతం చేసే "అద్భుత ట్రాపర్ " 27




'సుల్కానియా సజ్జలు' 13

ఆయుర్వేద జ్ఞాన మథనం 31

మీ సమస్య – పల్లెసజన పరిష్కారం 15



స్పందన 32


**కవర్ లోపలి పేజీల్లో ...**

ప్రశాంతతకి నిజమైన నిర్వచనం – హనీబీ కథ
అమ్మకానికి సిద్ధంగా వున్న రైతుల కోసం రైతుల ఇన్నోవేషన్లు

**మధ్య పేజీలో :**

'పల్లెసృజన' ఇన్నోవేటర్లు సాధించిన 'పేటెంట్లు'

Printed, Published and Owned by **P. Ganesham** and Printed at **M/s Narendra Grafix**, 1-5-1055/2/14, Saibaba Nagar, Old Alwal, Secunderabad, Medchal- Malkajgiri Dist. - 500010.Telangana State and Published at 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal- Malkajgiri Dist. –500094. Telangana State, Editor : **J. Sesimohan.**

## HoneyBee Regional Collaborators & Publications

**Honey Bee (English)**
AES Boys Hostel Campus, Near Gujarat University Library & SBI Bank, Navrangapura, Ahmedabad - 380 009 Gujarat, India.
Phone: 91-79-27912792, Fax: 91-79-27913293 Email: honeybee@sristi.org

**Karshakan Samsarikkatte (Malayalam)**
Fr Hubby Mathew
Peermade Development Society,
Peermade, Idukki - 685531,
Kerala hmathew@gmail.com

**Num Vali Velanmai (Tamil)**
Mr P Vivekanandan
45, T P M Nagar,Virattipathu,
Madurai - 625010 Tamil Nadu
vivekseva@gmail.com

**Palle Srujana (Telugu)**
Brig Pogula Ganesham VSM (Retd)
102, Vayupuri, Sainikpuri Post
Secunderabad-500 094 Telangana.
president@pallesrujana.org, www.pallesrujana.org

**Loksarvani (Gujarati)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

# సేంద్రీయ వ్యవసాయం కొనసాగాలంటే?!

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రయాసలు, డా. పాలేకర్, పద్మశ్రీ గ్రహీత లాంటి వారి శిక్షణ, శ్రీ ఖాదర్‌వలి ఆహారం – ఆరోగ్యం పై మనలను ప్రభావం చేసే ప్రవచనాలు, అనేక ఎన్.జి.ఓ.లు, రైతు సంఘాలు, గో ఆధారిత వ్యవసాయ కూటములు, దృఢ సంకల్పంతో సమస్యలకు భయపడకుండా ప్రయోగాలు చేస్తున్న వేలాది రైతులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మాధ్యమాలు – అన్ని వెరసి గత మూడు సంవత్సరాల్లో సేంద్రియ పద్ధతిలో పండిస్తున్న రైతులకు మార్గదర్శకత్వమే కాకుండా, మార్కెట్ కూడా ఎన్నో ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల ద్వారా విరివిగా లభిస్తున్నది. ఈ క్రమంలో రానున్న రెండు మూడు సంవత్సరాల్లో సేంద్రియ వ్యవసాయం కనీసం 20–30 శాతం తెలుగు రైతులు అమలు చేస్తారని ఒక అంచనా. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ఇదొక శుభ సూచకం కూడా.

రసాయన ఎరువుల వాడకం బాగా అలవాటు పడిన రైతాంగం, సేంద్రియ ఎరువుల వాడకానికి అలవాటు పడాలి. రెండు పద్ధతులు పూర్తిగా విరుద్ధంగా ఉంటాయి. రడీగా వున్న రసాయన ఎరువుల వాడకం రైతుకు సులువు. వాటిని నేరుగా తమ పొలాల్లో, పంటలపై చల్లుకోవడానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే రసాయన పురుగు మందులు కూడా వాడుకోవడానికి సిద్ధంగా వుంటాయి. ఇన్ని దశాబ్దాలుగా ప్రస్తుత రైతు తరం ఈవిధంగా పంటలు పండించుకున్నారు. సేంద్రియ పద్ధతిలో ప్రధానమైన విషయం మన భూమికి ఏమి చేస్తున్నామో పూర్తిగా అర్థం చేసుకుని, ఎందుకిస్తున్నామో చర్చించుకుని, వాటి తయారీకి కావలసిన వస్తువులను పోగు చేసుకుని, తన పంటలకు కావల్సినంత తానే తయారు చేసుకొని, దానికి కావాల్సిన సామగ్రి, శిక్షణ, జ్ఞానము ప్రతి రైతు నేర్చుకోవాలి. ఈవిధంగా తయారు చేసుకుని వాడటానికి కొంత సమయం పడుతుంది. ప్రతి రైతు తమతమ వ్యవసాయ క్యాలెండర్‌లో వీటిని చొప్పించాలి. వాడాల్సిన ఎరువులు కాని, పురుగు మందులు కాని సమయానికి పంటకు అందించడం చాలా ముఖ్యం. దానికై ముందు చూపుగా ఈ సేంద్రియ ఎరువులు తయారు చేసి ఉంచుకోవాలి. ఈ కార్యక్రమాలలో ఏవిధమైన లోటుపాట్లు ఉన్నా నష్టం రైతన్నదే కదా! లక్షల ఎకరాల్లో సేంద్రియ ఎరువులు వాడుకోవాలి. వాటికి సరియైన ముడి సరుకులు తయారుగా రైతులకు అందుబాటులో ఉండాలి. ఎలా చేయాలన్న జ్ఞానం, ఎలా వాడాలన్న విచక్షణ, ఎప్పుడు వాడాలన్న అవగాహన – ఇవన్నీ రైతులకు శిక్షణ ద్వారా తెలియజేయాలి. వీరందరికి స్థానికంగా మార్గదర్శకం చేసేవాళ్ళను నియమించాలి. గ్రామాల్లో సేంద్రియ రైతులు తమతమ అనుభవాలను ప్రయోగ విధానాలను పంచుకోవడానికి సదస్సులు నిర్వహించాలి. వ్యవసాయం 'అదును – పదును'తో ముడిపడి వుందని నానుడి. అందుకే సమయానికి రైతుకు అన్ని విధాలా సేంద్రియ వ్యవసాయం తమతమ పొలాల్లో చేసుకోవడానికి సహాయాన్ని అందించడం వ్యవస్థ బాధ్యత. "మీ వెనక మేము నీడలా ఉంటాం, మీరు రసాయన వ్యవసాయం నుండి సేంద్రియ వ్యవసాయానికి ధైర్యంగా ముందుకు రండి" అని రైతాంగానికి విశ్వాసం కల్గించేలా ప్రణాళికలు అమలు చేయాలి.



సేంద్రియ వ్యవసాయానికి రాష్ట్ర వ్యవసాయ శాఖలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తూ పైన వివరించిన వ్యవస్థను రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అమర్చాలి. అమలు అతి సామర్థ్యంగా జరగాలి. లక్షలాది రైతులకు అండగా నిలిచి వారి ప్రస్తుత వ్యవసాయ విధానాన్ని సున్నితంగా సేంద్రియానికి మార్చుకోవడానికి మనమంతా కృషి చేయాలి. ఈ రంగంలో ప్రావీణ్యులు, అనుభవజ్ఞులైన విశేషజ్ఞులు, సంస్థలు, రైతులు – అందరినీ సమీకరించి ఒక అరుదైన పద్ధతిలో వచ్చే రెండు సంవత్సరాలలో 30 శాతం వ్యవసాయం తెలుగు రాష్ట్రాల్లో సేంద్రియంగా మారడానికి అహర్నిశలు పాటుపడాలి.

అధిక సంఖ్యలో రైతులు సేంద్రియ వ్యవసాయానికి మారితే, దానికి కావలసిన ఎరువులు, పురుగు మందుల సరఫరాపై డిమాండు పెరుగుతుంది. ప్రతి రైతు, ప్రతి గ్రామం ఆ డిమాండుని తీర్చలేక పోవచ్చు. అలా అని వీటి ఉత్పత్తి కేంద్రీకరణ చేయడం కూడా సబబు కాదు. దానివల్ల నష్టాలే ఎక్కువ.

అయితే వికేంద్రీకరణ ప్రధానంగా, ప్రతి గ్రామం ఈ సేంద్రియ ఎరువు పంపిణీలో స్వయం సమృద్ధిగా ఉండేట్టుగా ప్లానింగ్ చేయాలి. గ్రామాల్లో చిన్న, సన్న పరిశ్రమల కేటగిరీలో ఈ ఉత్పత్తులు జరగడానికి గ్రామ యువతకు పూర్తి అవగాహనను, ఆర్థిక సహాయాన్ని, తగిన శిక్షణను ప్రభుత్వం ఇవ్వడానికి పూనుకోవాలి. పెద్దయెత్తున ఉత్పత్తికి కొంత యాంత్రీకరణ అవసరం. సాధ్యమైనంత వరకు స్థానికంగా ఉండే టెక్నాలజీతో సేంద్రియ ఎరువుల ఉత్పత్తికి కావలసిన యంత్రాలను తాయారు చేయాలి. ఎరువులు, పురుగు మందుల వితరణ పొలాల్లో రైతులు సునాయాసంగా చేయడానికి స్థానిక జ్ఞానంపై ఆధారపడిన యాంత్రీకరణకు శ్రీకారం చుట్టాలి. గ్రాస్‌రూట్స్ ఇన్నోవేటర్లకు విరివిగా ఈ బాధ్యతను అప్పగించాలి. గ్రామ స్థాయిలో ఈ ఎరువులను ధన రూపంలో విక్రయించకుండా వస్తురూపేణా బదిలీ జరిగేలా నిర్ణయించాలి. ఎరువుల తయారీకి కావలసిన ముడి సరుకులు రైతులు సరఫరా చేయాలి. దానికి బదులుగా ఈ స్థానిక ఉత్పత్తి సంస్థ సేంద్రీయ ఎరువులను రైతులకు తగినట్లుగా సకాలంలో, మంచి నాణ్యతతో సరఫరా చేయాలి. ఈ వ్యవస్థ సక్రమంగా పని చేయడానికి ఊరి పెద్దలకు బాధ్యతనివ్వాలి. అనాదిగా వున్న గ్రామ వ్యవస్థను పురుజ్జీవింపజేసి, సేంద్రీయ వ్యవసాయానికి తోడుగా స్థిరపరచాలి.

ఇప్పటికే ఆలస్యమైంది. సేంద్రియ వ్యవసాయ అవసరాలను ప్రతి రైతుకు సకాలంలో, సలక్షణంగా, ధన ప్రమేయం లేకుండా సరఫరా చేయడానికి వ్యవస్థను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి. సమగ్ర దృష్టిలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలంటే పంట విత్తిన దగ్గర నుండి అమ్మే వరకు స్పష్టమైన విధానం, పద్ధతి, పాత్రలు, ప్రమేయాలు, సలహాలు – పరిశోధనలు, ప్రయోగాలు అన్నీ ప్రజలకు అవగతం చేయాలి. అక్షరాలా అమలు చేయాలి. రైతు సమాజానికి వ్యవస్థపై విశ్వాసం కలిగేలా సామరస్యంతో, సమిష్టి శక్తితో వ్యవసాయ విధానంలో అత్యంత అవసరమైన ఈ మార్పుకు పూర్తి శక్తిని ఉపయోగించాలి. ఈ ఒక్క మార్పు మన సమాజానికి ఒక వరంగా, ఆహారంలో నాణ్యత, ఆరోగ్యంలో అభివృద్ధి, ఆర్థికంగా దారుఢ్యం, వాతావరణ పరంగా అత్యంత అనుకూలం అవుతాయి.

కరోనా ప్రథమ స్థాయిలో గ్రామ జీవితాలను ఎక్కువగా స్పృశించలేదు. దానివల్ల 2020 సంవత్సరంలో గ్రామాలు సస్యశ్యామలంగా జీవించాయి. దేశానికి కరోనా కాలంలో కూడా అతి ఎక్కువ ధాన్యాన్ని పప్పు దినుసులను, పండ్లను అందించాం. రెండవ స్థాయిలో ఊహించని విధంగా గ్రామాల్లో కరోనా ప్రవేశించింది. ధన, ప్రాణ నష్టాలు జరిగాయి. ఎన్నో కుటుంబాలు తమ ఆత్మీయుల్ని శాశ్వతంగా కోల్పోయారు. ఈ సంవత్సరం కొంచెం గడ్డు సమయం. రైతులు స్వయం రక్షణ చేసుకుంటూ, గ్రామ రక్షణ, దేశ రక్షణ, ఆహార భద్రత రూప్యా అందిస్తారని మనసారా 'పల్లెసృజన' ఆశిస్తున్నది.

పిల్లలు స్కూలుకు పోకపోవడం అందరికి ఇబ్బందిగా ఉంది. పిల్లల జ్ఞాన ప్రాప్తి గత సంవత్సరం నుండి నాస్తిగానే ఉంది. త్వరలో పాఠశాలలు తెరుస్తున్నారన్న ప్రభుత్వ నిర్ణయం అందరం స్వాగతిద్దాం. దీనికి మనసా వాచా కర్మణా అందరం సిద్ధంగా వుండాలి.

ఏదియేమైనా కరోనా మనల్ని ఇంకా వెంటాడుతూనే ఉందన్న సైంటిస్టుల హెచ్చరికలను మరవక, అన్ని స్వీయ జాగ్రత్తలు పాటిస్తూ, అందరిని కాపాడుకుంటూ ఈ నూతన వ్యవసాయ సంవత్సరంలో ముందుకు నడుద్దాం.

అందరి క్షేమం – ఆరోగ్యం మనసారా కోరుకుంటూ.....

**భవదీయ**

బ్రిగేడియర్ పోగుల గణేశం (రిటైర్డ్)

## పసి పిల్లలను 'పచ్చ కామెర్లు' వ్యాధినుండి కాపాడుకునే సంప్రదాయ వైద్యం

ప్రస్తుత సమాజంలో గర్భిణీ స్త్రీలు ప్రసవించిన వెంటనే పుట్టిన బిడ్డకు 'పచ్చ కామెర్లు' (జాండీస్) వున్నాయని కొందరు డాక్టర్లు వారికి ఔషధాలతో నియంత్రించే ప్రయత్నం చేస్తారు. అలా కాకుండా పుట్టిన బిడ్డలను ప్రతిరోజూ ఉదయం లేత సూర్యరశ్మిలో ఒక గంట పాటు అలాగే సాయంత్రం సంధ్యా సమయంలో తగ్గిన సూర్యరశ్మిలో మరో గంట కాళ్ళపై పడుకోబెట్టుకోవాలి. ఇలా ఒక వారం రోజుల పాటు చేస్తే పసి పిల్లలకు పచ్చ కామెర్ల వ్యాధి తగ్గిపోతుంది. ఇది ప్రకృతి మనకు ప్రసాదించిన వరం.

ఈమధ్య 'పల్లెసృజన' వాలంటీర్ కృపాకర్ గారి మనవరాలికి ఈ ప్రక్రియతో పుట్టిన 7 రోజుల్లో పచ్చకామెర్లు తగ్గిపోయాయి. డాక్టర్లు కూడా నిర్ధారించారు. కృపాకర్ గారి తల్లి (85 సంవత్సరాలు) 'వరమల్లీశ్వరి' ఆప్యాయంగా ఇచ్చిన సలహాకు చిట్టిపాప సునాయసంగాఆరోగ్యవంతం కావడానికి కారణం 'సంప్రదాయ జ్ఞానంపై విశ్వాసమే'.

# సాంప్రదాయ జ్ఞానంతో 'కరోనా'ను తరిమి కొట్టిన
# తెలంగాణ గ్రామం "సుక్కలతీర్థ"



- పల్లె వీరరాఘవ రెడ్డి

ప్రపంచాన్నే గడగడలాడిస్తున్న "కరోనా" వ్యాధికి భయపడి ప్రజలంతా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నా, కొందరు మాత్రం మన సనాతన వ్యవస్థ అందించిన 'ఆయుర్వేదాన్ని' ఆశ్రయించటం వల్ల మన దేశం పేరు ప్రపంచ దేశాల్లో ఒక ప్రత్యేకతను చాటుకుందని చెప్పవచ్చు. ఈ విషయాన్ని అంగీకరించలేక కొన్ని దేశాల పత్రికలు భారతదేశం పై తమ అక్షరంతో దండయాత్ర సాగిస్తున్నాయి అని కొందరు అనుకుంటున్నారు కూడా. కరోనా నియంత్రణలో ఆసుపత్రి, పోలీసు, మున్సిపల్ విభాగాల అవిశ్రాంత పోరాటం అనిర్వచనీయమైనదే అయినా వీరికి సమాంతరంగా పనిచేసిన 'సాంప్రదాయ జ్ఞానం', 'సాంప్రదాయ వైద్యుల' కృషి కూడా వీరికి ఏమాత్రం తీసుపోదు అని నమ్ముతోంది 'పల్లెసృజన'. వార్తల్లో పట్టణాల్లోని ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న వైనాన్ని, వారి కష్ట, నష్టాలను చూపుతున్నారే కానీ, మారుమూల ప్రాంతాల్లోని సాంప్రదాయ వైద్యుల కృషి వల్ల ఎన్నో గ్రామాలు ఈ మహమ్మారి బారిన పడకుండా కాపాడారు.

సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి కరోనా మహమ్మారిని నియంత్రించిన అనేక గ్రామాల్లో తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా, కంగిటి మండలంలో గల "సుక్కల తీర్థ" అనే ఓ మారుమూల గ్రామం (రిమోట్ విలేజ్). ఈ గ్రామంలో అన్నీ కలిపితే వంద ఇండ్లకు మించి వుండవు. పట్టణానికి దూరంగా వుండటం వల్ల ఆ గ్రామానికి పట్టణపు అలవాట్లు అంతగా దరిచేరక పోవటంతో గ్రామీణులంతా సాంప్రదాయబద్ధంగా ప్రకృతితో మమేకమై జీవిస్తూ వుంటారు. కరోనాను విజయవంతంగా ఎటువంటి ఆసుపత్రి ఖర్చులూ లేకుండా కేవలం సాంప్రదాయ పద్ధతులతో వ్యాపిస్తున్న వ్యాధిని నియంత్రించుకున్న 'సుక్కలతీర్థ' గ్రామం గురించి తెలుసుకుందాం.....

'సుక్కల తీర్థ' గ్రామంలో మొదట 'పల్లెసృజన' ఇన్నోవేటర్ పాండు రంగారావు తండ్రికి (దాదాపు 70 సంవత్సరాల వయస్సు) కరోనా సోకింది. ఇతని తల్లి విపరీతమైన మధుమేహ వ్యాధిగ్రస్తురాలు. ఈమెకి కూడా కరోనా సోకింది. వీరికి ఎలా వచ్చింది అని ఆలోచించి గ్రామంలో కరోనా లక్షణాల వున్న అందరినీ తమ గ్రామానికి 30 కిలోమీటర్ల దూరంలో వున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన 'బీదర్' పట్టణానికి తీసుకు వెళ్ళి పరీక్షలు చేయించగా, గ్రామం మొత్తంలో దాదాపు 50 మందికి కరోనా సోకినట్లు నిర్ధారణ అయ్యింది. అప్పటికే రాష్ట్రంలో కరోనా విలయ తాండవం చేస్తున్న సమయం కావడం, వార్తల్లో ప్రముఖంగా ఆసుపత్రుల్లో బెడ్లు లేక రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆ ఊరి ప్రజలు గమనించారు. ఇక అప్పుడు ఏం చేద్దామని అనవసరంగా కంగారుపడకుండా, ఆ గ్రామంలోని పెద్ద మనుషులు మనం ఆయుర్వేదంతోనే ఈ మహమ్మారిని మన గ్రామం నుండి పారద్రోలుదాం. మనమున్న పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్ళి ప్రాణాలు కాపాడుకునేంత ఆర్థిక స్థోమత మనకు లేదు, పైగా ఆసుపత్రికి వెళుతున్నాము అంటే శవాలను కూడా చూసే అవకాశముండదు. ఈ నిర్ణయంతో ముందుకు సాగారు గ్రామ ప్రజలు.

వెంటనే పెద్దమనుషుల అనుభవాలతో ఇస్తున్న సాంప్రదాయ వైద్య సూచనలను గ్రామీణులు అందరూ పాటించడం మొదలు పెట్టారు. గ్రామంలోని ప్రతి ఇంట్లో, ముఖ్యంగా కరోనా సోకిన వారి ఇళ్ళల్లో మరీ ఎక్కువగా 'ఆవు పేడతో చేసిన పిడకలకు నిప్పు అంటించి, అది బాగా అంటుకున్న తర్వాత మంటను ఆర్పేసి, నిప్పు రాజుకున్న చోట వెల్లుల్లి పొట్టు, వాము పొట్టు (దీన్నే ఆ గ్రామస్తులు 'ఊదు' అంటారు) అందులో వేస్తే పిడకల నుండి పొగ వస్తుంది. ఆ పొగ ఇళ్ళంతా వ్యాపించేలా చేశారు.

ఆ గ్రామంలో వేపతేనె బాగా లభిస్తుంది. సాధారణంగా లభించే తేనె తియ్యగా వుంటుంది. కానీ వేప తేనె తియ్యదనంతో పాటు కొద్దిగా వేపకుండే చేదు గుణం కలగలిపి వుంటుంది. ఉదయం లేవగానే వేడి నీరు కాచుకుని అందులో ఒక చెంచాడు వేప తేనె కలుపుకుని త్రాగటం, రావిచెట్టు ఊడల చివరలో తెల్లగా వున్న భాగాన్ని మాత్రమే కత్తిరించి తెచ్చుకుని మెత్తగా దంచి నీటిలో వేసి కషాయం చేసుకుని త్రాగటం, రాగి అంబలి, జొన్న అంబలి లను గ్రామంలో కరోనా లక్షణాలున్న ప్రతి ఒక్కరూ తీసుకునేలా శ్రద్ధ తీసుకున్నారు. ప్రతి రోగి ముఖ్యంగా వారి గ్రామ పరిసరాల్లో లభించే వారి వాడుకలో చెప్పుకునే "కాకి వేరు" ను మెత్తగా నూరి పొడి చేసుకుని, ఆ పొడిలో కొద్దిగా యాలకులు, లవంగము కలుపుకుని రోజూ ఒక టీ స్పూన్ పొడిని నీటిలో వేసుకుని కషాయం తయారు చేసుకుని త్రాగటం జరిగింది. వీటితో పాటు నీటిని బాగా వేడి చేసుకుని, అందులో చిటికెడు పసుపు వేసి, బాగా ఆవిరి తీసుకున్నారు. కరోనా సోకిన రోగులకు అన్నం అంతగా రుచించదు కాబట్టి వీలైనన్ని ఎక్కువ సార్లు అంబలి త్రాగేలా శ్రద్ధ తీసుకున్నారు. ఈ విధానమంతా ఎన్నో రోజులు చేయ్యలేదు వాళ్ళు కేవలం 3 నాలుగు రోజులు మాత్రమే చేశారు అంతే. రోగ లక్షణాలు కొద్దిగా ఎక్కువ





వున్నవారు మాత్రం ఒకటి రెండు రోజులు ఎక్కువ తీసుకున్నారు.

ఆ గ్రామస్తులకు ఇప్పుడు కరోనా వల్ల ఎలాంటి భయమూ లేదు. ఎవ్వరిని పలకరించి కరోనా గురించి చెప్పినా అదేం పెద్ద రోగమేం కాదు. కొద్దిగా శ్రద్ధ తీసుకుని సాంప్రదాయ పద్ధతులు పాటిస్తే చాలు అదే నయమైపోతుంది అని ఎంతో ధైర్యంగా చెప్తున్నారు. పాత సాంప్రదాయ పద్ధతులను ఎవరైతే చక్కగా పాటిస్తుంటారో అటువంటి వారిని కరోనా ఏమీ చేయలేదు అంటాడు మన ఇన్నోవేటర్ పాండు రంగారావు.

ఇలా తమ గ్రామాన్ని పూర్వనుండి వస్తున్న సాంప్రదాయ పద్ధతులతోనే మహమ్మారిని పారద్రోలటంతో పాటు, మళ్ళీ ఆ గ్రామంలోకి కరోనా చొరబడకుండా చేసి విజయం సాధించారు. ఆ గ్రామంలో దాదాపు 50 మందికి కరోనా సోకినా, ఒక్కరు కూడా ఆసుపత్రికి వెళ్ళలేదు, ఒక్కరు కూడా చనిపోలేదు.

ఈ మహమ్మారి ఇప్పట్లో మనల్ని వదిలేట్లు లేదు అని వస్తున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచైనా గ్రామాల్లో అక్కడక్కడా ఇలా ఆవు పేడతో వెల్లుల్లి పొట్టు, వాము పొట్టు లాంటి వ్యవసాయ వ్యర్థాలను వేసి అప్పుడప్పుడూ తగలబెట్టి పొగ వచ్చేలా చేయగలిగితే గ్రామాల్లోకి ఎన్నో రకాల మహమ్మారి వైరస్‌లతో పాటు దోమలు కూడా లేకుండా చేసుకోవచ్చు. ఇకనుంచైనా గ్రామస్తులు ఈ విషయంలో జాగ్రత్త తీసుకుంటే కొంత వరకు ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం వుంటుందని సూచిస్తోంది 'పల్లెసృజన'.

సుక్కల తీర్థ గ్రామస్తుడు, ఇన్నోవేటర్ కంటాలి పాండు రంగారావు (**ఫోన్ :9177876554**) 'పల్లెసృజన'తో కరోనాను ఎదుర్కోవడంలో తమ గ్రామ సామర్థ్యాన్ని పంచుకున్నందుకు కృతజ్ఞతలు చెబుతోంది. ●

## సాంప్రదాయ వైద్యానికి పెద్దపీట

# 'కరోనా' మహమ్మారిపై సాంప్రదాయ విజయాలు





- పల్లె వీరరాఘవ రెడ్డి

గత ఒకటిన్నర సంవత్సరాలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న 'కరోనా' మహమ్మారి గురించి తెలియని వారుండరు. మరీ ముఖ్యంగా మన భారతావనిని రెండవ దశ మహమ్మారి గడగడ లాడించింది. ఈ 'వైరస్' మనుషుల సృష్టించారా లేక ప్రకృతి ప్రకోపంతో వచ్చిందా అన్నది ఇంకా నిర్ధారణ కాలేదు.  ఇంత వరకు ఊహాజనితమైన వైద్యం అందిస్తున్నారే తప్ప 'ఇదే దీనికి విరుగుడు' అని మాత్రం ఖచ్చితంగా చెప్పలేని స్థితి. కరోనాతో కాక, దానివలన వచ్చిన లక్షణాలను బట్టి వైద్యం చేస్తున్నారు. అంటే లక్షణాలకే వైద్యం జరుగుతుంది కాని కరోనా నివారణకు కాదు.

ఈ పరంపరలో ఏ శక్తినైనా, సమాజ వినాశకారినైనా ఎదుర్కోగల సత్తా 'ఒక్క ప్రకృతికే వుంది' అని నిరూపితమయ్యే ఎన్నో సాక్ష్యాలను వింటున్నాము. వాటిలో కొన్నింటిని మన పాఠకుల కోసం అందించాలన్న ప్రయత్నం చేస్తోంది 'పల్లెసృజన'.

**ఈ క్రింద చెప్పినవేవీ సశాస్త్రీయంగా నిరూపితమైనవి కావు. కేవలం నిష్ణాతులైన మూలికా వైద్యులు తమ స్వంత అనుభవంతో, సాంప్రదాయంగా వస్తున్న వైద్య విధానాలను జోడించి కరోనా మందుగా కాక, కరోనా లక్షణాలని నియంత్రించే చిట్కాలుగా మాత్రమే గ్రహించాలని మనవి.**

ఈ మహమ్మారిని నివారించడానికి ఎందరో సాంప్రదాయ వైద్యులు ఈ వ్యాధి వివరాలను నిశితంగా పరిశీలించి ఆ వ్యాధి వల్ల వచ్చే లక్షణాలను నియంత్రించే క్రమంలో ప్రకృతిలో లభించే మూలికలు, ఆకుల లక్షణాలను అవగతం చేసుకుని ఎవరికి అవగాహన ఐన పద్ధతిలో వారు ఔషధాన్ని తయారు చేసి, వారిని/ ఔషధాన్ని నమ్మిన వారికి మాత్రమే ఇస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా ప్రపంచానికి తెలిసి వచ్చిన పేరు 'ఆనందయ్య' వైద్యం. నెల్లూరు జిల్లా 'కృష్ణపట్నం' అనే ఓ చిన్న గ్రామానికి చెందిన సాంప్రదాయ వైద్యుడు ఆనందయ్య వేలాది మందికి తన వైద్యాన్ని అందించి కేవలం కొద్ది నిమిషాల్లోనే రోగులకి స్వాంతన కలిగిస్తున్న వైనాన్ని చూసి ప్రపంచమే విస్తు పోయింది.

రాజు – పేద అనే తేడా లేకుండా ఈ మహమ్మారి ఎందరో గొప్ప వారిని కబళించి వేసింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆనందయ్య చేసే వైద్యం ఎంతోమందికి ఆశాకిరణంలా నిలుస్తోంది. సశాస్త్రీయం కాదని కొందరు నిలిపివేసే ప్రయత్నం చేసినా, చివరికి అన్ని శాఖల నుండి అన్ని రకాల అనుమతులూ పొంది, చివరికి కోర్టు వారి ఆశీస్సులతో ప్రజలకు పంపిణీ చేయడానికి ఆమోదించ బడింది. ఏదియేమైనా 'ఆనందయ్య' రూపంలో మూలికా వైద్యానికి ఆయుష్షు పెరగడం "ఆనందమేకదా"!

ఇక్కడ అందరూ గమనించాల్సిన అంశం ఒకటి నిగూఢంగా దాగుంది. మానవాళి రోగాలను నియంత్రించే అల్లోపతి మందులలో చాలావరకు ప్రకృతిలో లభించే మూలికలను కూడా వినియోగిస్తున్నారు. ఆ మూలికలను మాత్రల రూపంలో అందిస్తే అది 'శాస్త్రీయం' అని, అదే మూలికలను సాంప్రదాయ వైద్యులు నేరుగా అందించి రుగ్మతలను నయం చేస్తే దాన్ని 'అశాస్త్రీయం' లేదా 'నాటు వైద్యం' అనటమేంటో ఇప్పటికీ చాలామందికి అర్థం కావటం లేదు.

ఏదేమైతేనేం సాంప్రదాయ వైద్యానికి పెద్దపీట వేసే దిశలో మన ప్రభుత్వాలు కూడా ముందడుగు వేశాయి. ఈ సాంప్రదాయాన్ని మనం కాపాడుకో గలిగితే దేశంలో

మున్ముందు ఖర్చు లేని లేదా తక్కువ ఖర్చుతో చాలా రోగాలు నయమౌతాయి. అందుకు మన భారత దేశం అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశిద్దాం.

**కరోనా నియంత్రణకు సాంప్రదాయ వైద్యుడు 'అబ్దుల్ కరీం' చిట్కాలు**

కర్నూలు జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలో వృత్తిపరంగా ఒక మెకానిక్ అయిన 'అబ్దుల్ కరీం' తన కుమారున్ని ఒక మహమ్మారి కబళించి, కళ్ళెదుట ఎదిగిన కొడుకు చనిపోతుంటే తట్టుకోలేక, సాంప్రదాయ వైద్యం తప్ప తన కొడుకుని ఎవ్వరూ కాపాడ లేరు అనుకున్నాడు. తన కొడుకు రోగ లక్షణాలకు ఏయే మూలికలు ఎలా విరుగుడు చేస్తాయి అని కొన్ని గ్రంధాలను, కొంతమంది సాంప్రదాయ వైద్యుల సలహాలతో తానే వైద్యుడుగా మారిపోయాడు. కొద్ది రోజుల్లో మరణిస్తాడు అనకున్న కొడుకును కొన్ని సంవత్సరాల పాటు బ్రతికించుకో గలిగాడు. నాటినుండి 'మెకానిక్ కరీం' కాస్తా 'సాంప్రదాయ వైద్యుడు కరీం' గా మారిపోయిన వైనం 'పల్లెసృజన' పాఠకులకు పరిచితమే.

ఈ కరోనా విరుగుడుకు ఎన్నో గ్రంథాలను, తన అనుభవాన్ని క్రోడీకరించి ఏ మూలికలు అమ్మే దుకాణాల్లోనైనా సులభంగా లభించే కొన్ని రకాల మూలికలతో ఒక మందును తయారు చేసి వందలాది మందికి ఇచ్చి ఉపశమనం కలిగించాడు. తాను మొదట మందు తయారు చేసి కొందరు రోగుల వద్దకు వెళ్ళి 'మీరు తీసుకునే అల్లోపతి వైద్యం మానవలసిన అవసరం లేదు. వాటితో పాటు నేను ఇచ్చే మందును కూడా తీసుకోండి, దీనివల్ల ఎటువంటి ప్రమాదము ఉండదని తెలిపి తాను తయారు చేసిన మందును అందించిన కేవలం మూడు నాలుగు రోజుల్లోనే కోలుకున్నారు' అని విజయ దరహాసంతో 'పల్లెసృజన' ద్వారా తన వైద్య వివరాలను బహిర్గతం చేశాడు.

**కరీం అందిస్తున్న 'కరోనా' వైద్య నిర్మూలను ఔషధాలు:**

ఇక్కడ వివరించే అన్ని రకాల మూలికలు ఆయుర్వేద మందులు అమ్మే దుకాణాల్లో లభిస్తాయి. వీటిని ఎలా సేకరించాలి అన్న అనుమానం అవసరం లేదు.

**అ. కావలసిన పదార్థాలు** : 1. గంటుబారంగి మూలిక / చూర్ణం : 100 గ్రా., 2. అతి మధురం చూర్ణం : 100 గ్రా., 3. 'వజ' చూర్ణం : 100 గ్రా., 4. తేనె : ఒక చెంచా.

ఈ మూడింటిని కలిపి ఒక గాజు సీసాలో వేసి వుంచుకుని, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఒక చెంచాడు



పొడిని ఒక గ్లాసు నీటిలో వేసుకుని ఆ నీరు అర గ్లాసు అయ్యే వరకు వేడి చేసి, అందులో ఒక స్పూను తేనె కలుపుకుని ఆ కషాయాన్ని తీసుకోవాలి.

**ఆ. కావలసిన పదార్థాలు** : 1. అడ్డసరం ఆకు చూర్ణం : ఒక చెంచా, 2. అల్లం ముక్క: కొద్దిగా, 3. పసుపు : చిటికెడు

అల్లం ముక్కను మెత్తగా నూరుకుని, అడ్డసరం చూర్ణం, చిటికెడు పసుపు అందులో వేసుకుని ఒక చిన్న గ్లాసు నీటిలో వేసి ఆ నీరు సగం అయ్యే వరకు వేడి చేసుకుని కషాయం తయారు చేసుకుని ప్రతిరోజూ సాయంత్రం పూట సేవించాలి. అవసరం అనుకుంటే ఇందులో బెల్లం కలుపుకుని త్రాగవచ్చు.

**ఇ. కావలసిన పదార్థాలు** : 1. సీతోఫలాది చూర్ణం : ఒక స్పూను, 2. తేనె : తగినంత

సీతాఫల చూర్ణం చేతిలో వేసుకుని, అందులో తగినంత తేనె కలుపుకుని ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నాలుకతో నాకాలి. దీనివల్ల కొందరు రోగుల్లో దగ్గు వస్తే అందులో రక్తం కూడా వస్తుంది. అటువంటి వారికి కూడా ఇది చాలా బాగా పని చేస్తుంది. ఇది 'బ్లాక్ ఫంగస్' కు కూడా పని చేస్తుందని అంటాడీయన.

పైన తెలిపిన మూడు వైద్యాలను క్రమం తప్పకుండా కేవలం మూడు రోజుల పాటు తీసుకుంటే చాలు ఎటువంటి స్థాయిలో వున్న కరోనా రోగియైనా సరే కేవలం మూడు రోజుల్లో తేరుకుంటాడు అని తెలియజేస్తున్నారు సాంప్రదాయ వైద్యులు అబ్దుల్ కరీం. మరిన్ని వివరాలకు సాంప్రదాయ వైద్యుడు **'అబ్దుల్ కరీం', ఫోన్ నెం. : 6304635455 సంప్రదించ గలరు.**

# 800 సంవత్సరాల పురాతన ఆయుర్వేద ఔషధం "సర్వ జ్వరహర చూర్ణ"

**తయారీకి కావలసిన పదార్థాలు :**

❀ శొంఠి, పిప్పళ్లు, మిరియాలు – ఒక్కోటి 20 గ్రా.

❀ లవంగం, ఏలకులు, జాజికాయ, జాపత్రి, తులసి, దాల్చిన చెక్క – ఒక్కోటి 10 గ్రా.

పై దినుసులన్నీ మెత్తగా పొడి చేసి, పలుచటి వస్త్రంలో కాయిదం (జల్లి) పట్టి ఈ చూర్ణాన్ని తయారు చేసుకుని ఒక సీసాలో ఉంచుకోవాలి. ఏ జ్వరానికైనా ఒక చెంచా చూర్ణము అరగ్లాసు నీళ్ళలో కలిపి, అందులో 50 గ్రా. బెల్లం వేసి ఉడికించాలి. ఆ తర్వాత ఆ ద్రావణాన్ని వడపోసి త్రాగితే అన్ని రకాల జ్వరాలు మెల్లగా తగ్గిపోవడం ప్రారంభం అవుతుంది.

**మూలం :** ఆరోగ్య శతక్; రచయిత : పూజ్యులు నాగరాజు గారు;

**సంప్రదింపులకు :** శ్రీ సాధన్ భట్టాచార్య, ఫోన్ : 9692 40122.

### కోవిడ్-19 రోగులపై ప్రయోగం

ఈ "సర్వ జ్వరహర చూర్ణ" పొడిని శ్రీ భంవర్‌లాల్ దూగర్, ఆయుర్వేద విశ్వ భారతి, సర్దార్ షహర్, రాజస్థాన్‌లో 102 మంది 'కోవిడ్–19' రోగులపై ప్రయోగించడం జరిగింది. తరుపతి బికనీర్ మెడికల్ కళాశాలలో జరిపిన పరీక్షల్లో వీరందరికీ 'నెగటివ్' వచ్చింది.

ఈ చూర్ణం ముఖ్యంగా మన శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంరపొందిస్తుంది. దీని మూలంగా వైరస్ వారి శరీర అంగాలపై ప్రభావం చూపించలేక చనిపోతుందని వైద్యుల అభిప్రాయం.

**ఈ రిపోర్టుపై సంప్రదించడానికి :** రోహిత్ దింగ్రా, ఫోన్ : 99906 64041.

యం.బి.ఎల్.డి. ఆయుర్వేద విశ్వ భారతి, సర్దార్ షహర్, రాజస్థాన్.

### తెలుగు రాష్ట్రాల్లో ప్రయోగాలు

అమరావతికి చెందిన 'పల్లెసృజన' ఇన్నోవేటర్ ఈ చూర్ణం తయారు చేసి కొన్ని వందల మంది 'కోవిడ్–19' రోగులకు ఉపశమనం కలిగించాడు.

'పల్లెసృజన' పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు 'వీరరాఘవ రెడ్డి' కుటుంబంలో తన భార్య, కొడుకు, కోడలు, ఇద్దరు మనవళ్ళకు 'కరోనా' సోకింది. కానీ, ఇతను గత ఒకటిన్నర సంవత్సరాలుగా నిరంతరం వాడుతునే వుంటం వల్ల ఇంట్లో అందరినీ కరోనా పలకరించినా, ఇతన్ని మాత్రం దరి చేరలేక పోయిందని ఆయన విశ్వాసం. వీరు ఉదయం ఈ చూర్ణం వేడి నీటిలో వేసుకుని, అందులో కాస్త తేనె, నిమ్మరసం వేసుకుని సేవిస్తారు. అందువల్లనే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతూ వచ్చింది.

## 'పల్లెసృజన' కార్యాలయంలో అందుబాటులో ఈ ఆయుర్వేద ఔషధం



'సర్వ జ్వరహర చూర్ణ' అనే ఆయుర్వేద చూర్ణం ప్రస్తుతం 'పల్లెసృజన' కార్యాలయంలో అందుబాటులో వుంది. కావలసిన వారు కార్యాలయానికి నేరుగా వచ్చి కానీ, ఫోను ద్వారా సంప్రదించి కొరియర్ ద్వారా తెప్పించుకోవచ్చు.

మీరు సంప్రదించాల్సిన చిరునామా

**'పల్లెసృజన' కార్యాలయము, 77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.**
**ఫోన్ : 040-27111959, సెల్ : 9652801700**

# 10వ జాతీయ ద్వైవార్షిక పోటీ విజేతలు




**ఎన్.ఐ.ఎఫ్. వారు 2019లో నిర్వహించిన 10వ జాతీయ స్థాయి ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో జాతీయ బహుమతి పొందిన విజేతల వివరాలు**

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి వ్యాసాలకు స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

**జాతీయ ప్రోత్సాహక పురస్కారం**

**అభివృద్ధి చేయబడ్డ మిరప రకం 'హెలెన్ మొరోక్'**

పేరు : **లెయిమా పోక్పం హెలెంద్రో సింగ్,**

నివాసి : **ఇంఫాల్ పశ్చిమం, మణిపూర్.**



52 సంవత్సరాల 'లెయిమా పోక్పం హెలెంద్రో సింగ్' పశ్చిమ ఇంఫాల్ ప్రాంతంలో కాయగూరలు పండించే ఒక అభ్యుదయ రైతు. ఈయన తన పొలంలో మిరప, కాబేజీ, కాలీఫ్లవర్, దోస, బఠాణీలే కాక వరి కూడా పండించేవాడు.

1990-91 ప్రాంతంలో ఈయన తల్లిదండ్రులు స్థానికంగా దొరికే రెండు రకాల మిరప పండించేవారు. ఒకటి మెయితై మొరాక్– యిది మంచి రుచికి, పెద్ద పెద్ద కాయలకీ ప్రశిద్ధి. కాకపోతే త్వరగా పంటకి రాకపోవటం, వచ్చినా తక్కువ దిగుబడి ఇవ్వటం దీని లక్షణాలు. ఇక రెండవ రకం 'థా అనిమాకిక్ ఛబీ' అనేది. ఈ రకాన్ని ఆ ప్రాంతంలో రైతులు చాలామంది పండించేవారు. కారణం కాయలు చిన్నగా ఉండి, పంట త్వరగా చేతికొచ్చేది. ఎక్కువ దిగుబడి ఉండేది. 1995 నుంచి సింగ్ అనిమాకిక్ ఛబీ రకంతో పాటు అచర్ మురోక్ రకాలు పండించటం ప్రారంభించాడు. 1995లో అనిమాయిక్ ఛబీ పంట కోస్తున్నపుడు సాధారణంగా చిన్న కాయలు ఉండాల్సిన చోట కొన్ని మొక్కలకి పెద్ద పెద్ద కాయలు ఉండటం గమనించాడు. ఆ కాయలను సేకరించి, విత్తనాలుగా వాడి విడిగా పొలంలో విత్తాడు. ఈవిధంగా పెద్ద పెద్ద కాయలు సేకరించి విత్తనాలు చేసి నాటి, 2005 నాటికి ఒక రకాన్ని స్థిరపరిచాడు. అప్పటికి కాయలు పెద్దగా ఉండటమే కాక, అధిక దిగుబడినివ్వసాగింది. సాధారణంగా చిన్న సైజులలో ఉండే ఒక మోస్తరు దిగుబడినిచ్చే 'థా అనిమాకిక్ ఛబీ' రకం ఈ విధంగా పెద్ద కాయలతో అధిక దిగుబడిని ఇవ్వటంతో ఆ చుట్టు ప్రక్కల రైతులే కాక అనేక మంది శాస్త్రవేత్తలు కూడా ఇతని పొలాన్ని సందర్శించారు. 2005 నుండి ఈ రకం చాలా ప్రాచుర్యం పొందింది. ఇతను 'కమొంగో' ప్రాంతంలోనే కాక, బిష్ణుపూర్ మణిపూర్ లోని తూర్పు ఇంపాల్, పశ్చిమ



ఇంఫాల్‌లలో కూడా చాలామంది రైతులు ఈ రకాన్ని వెయ్యటం ప్రారంభించారు. ఈ రకానికి అతను తన పేరుననే 'హెలెన్ మొరోక్' అని పెట్టుకున్నాడు.

ఈ రకం ఆలస్యంగా కాక, త్వరగా కాపుకు వచ్చే మధ్యకాలంగా పండే రకం. మణిపూర్ లాంటి ప్రదేశంలో అక్టోబర్, నవంబర్‌లలో నాటుకోవటానికి అనువుగా వుంటుంది. కాయలు పెద్దగా, వెడల్పుగా, పొడుగ్గా వుండి, ఎర్రని రంగుతో, మితిమీరిన కారం లేకుండా ఉండి, మంచి రుచి కలిగి వుంటాయి. అన్నిటికన్నా ముఖ్యం మిరప పంటని ఎక్కువగా సోకే ఆకుముడత తెగులు నుండి స్వతహాగా రక్షణ కలిగి వుంటుంది. మణిపూర్ ఇంఫాల్‌ని కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎన్.ఐ.ఎఫ్. వారు చేయించిన క్షేత్ర పరీక్ష శోధనలలో ఈ రకం ఇతర రకాలకన్నా చాలా రెట్లు రుచిలో, రంగులో, సైజులో, చీడపీడలను తట్టుకునే గుణంతో కలదని నిర్ధారించటం జరిగింది. దిగుబడి కూడా చాలా ఎక్కువేనని తేలింది. దాని తరువాత ఈ "హెలెన్ మొరాక్" రకం మిరప విత్తనాలని విష్ణుపూర్, మణిపూర్ లోని తూర్పు, పడమర ఇంఫాల్, మరియు ఇతర ప్రదేశాలలో కూడా రైతులు విరివిగా పండించటం జరుగుతోంది. వారు చెప్పినదాని ప్రకారం ఈ రకం ఎక్కువ దిగుబడి నివ్వటమే కాక, మార్కెట్‌లో మంచి ధర పలుకుతున్నదట.

ఈశాన్య రాష్ట్రాల వారికి ఒక మంచి, లాభదాయక మైన మిరప విత్తనం అందించినందుకు గాను ఎన్.ఐ.ఎఫ్. వారు తమ 10వ జాతీయ స్థాయి గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలు 2019 కి గాను 'హెలేందర్ సింగ్'ను ప్రోత్సాహక పురస్కారంతో సత్కరించారు.

## జాతీయ ప్రోత్సాహక పురస్కారం

## నాథ్ జంబో సీడ్‌లెస్ - అభివృద్ధి చేసిన నల్లద్రాక్ష

పేరు : **విఠల్ నివృతి థోరట్**

నివాసి : **పూనే, మహారాష్ట్ర**



మహారాష్ట్ర లోని పూణే ప్రాంతానికి చెందిన 76 సంవత్సరాల విఠల్ నివృత్తి థోరట్ గత 50 సంవత్సరాలు గా ద్రాక్ష పండించటంలోనే గడిపాడు. ఈయన ఎంతో కాలం పరిశోధనలు జరిపి 'నాథ్ జంబో సీడ్‌లెస్' అనే నల్ల ద్రాక్ష రకాన్ని రూపొందించాడు. ఇది పెద్ద పళ్ళతో పెద్ద గుత్తులతో ఎక్కువ తడిదనంతో చాలా కాలం నిలువ ఉంటాయి.

ఈయన తన తోటలోనే గ్రాఫ్టింగ్ పద్ధతి మరియు ఎంపిక పద్ధతి ఉపయోగించి రూపొందించాడు. 1997వ సంవత్సరంలో తన 'శరద్' రకం ద్రాక్ష చెట్లలో ప్రత్యేకించి మూడు చెట్లకి కాసిన ద్రాక్ష గుత్తులు పెద్దగా ఉండి, పండ్లు కూడా పెద్దగా చాలా తియ్యగా ఉండటం గమనించాడు. దీనినుంచి వచ్చిన పండ్లకి మార్కెట్‌లో మంచి ధర పలికింది. దీంతో ఈయన వేరువేరు ద్రాక్ష రకాలతో గ్రాఫ్టింగ్ పద్ధతిలో ఎంపిక పద్ధతిలో ప్రయోగాలు చేసి, మంచి లక్షణాలు స్థిరపడటానికి దాదాపు అయిదు సంవత్సరాలు పట్టింది. 2007లో ఈయన ఈ కొత్త రకానికి 'నాథ్ జంబో సీడ్‌లెస్' అని పేరు పెట్టి ఒక ఎకరం పొలంలో నాటాడు. 2011 నాటికి దీనిని గ్రాఫ్టింగ్ పద్ధతిలో 4 ఎకరాలకి పెంచాడు. ఈయన వద్దనుంచి ఈ రకాన్ని తీసుకొన్న ద్రాక్ష రైతులంతా చాలా బాగుంది, మంచి ధర పలికింది మార్కెట్‌లో అని చెప్పారు.

ఈ 'నాథ్ జంబో సీడ్‌లెస్' రకం 125–130 రోజుల్లో కోతకొస్తుంది. 24–40 మి.మీ. సైజులో కోలగా వున్న పెద్ద కాయలు చాలా తియ్యగా ఉండి, పెద్ద గుత్తులలో ఎక్కువ దిగుబడితో దాదాపు 3 నెలలు నిలువ ఉండేలా మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. ఇది ప్రత్యేకించి విదేశాలకు ఎగుమతి చెయ్యటానికి చాలా అనువుగా ఉంటుంది. దీనికి కారణం ఎక్కువ కాలం నిలువ ఉండటం. పూనేలోని నారాయణ్ గావ్, కృషి విజ్ఞాన కేంద్రం వారు ఎన్ఐఎఫ్ వారి సహకారంతో దీనిపై క్షేత్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించి,



సాధారణ ఇతర రకాల నల్ల ద్రాక్షకన్నా ఈ 'నాథ్ జంబో సీడ్‌లెస్' రకం మంచి రంగు, రుచి, సైజు కలిగి, ఎక్కువ కాలం నిలువ వుంటుంది కనుక మార్కెట్‌లో 25 నుంచి 40% ఎక్కువ ధర పలుకుతోందని నిర్ధారించి, ఐరోపా మరియు ఇతర ఆసియా ఖండపు దేశాలకు ఎగుమతులు చెయ్యటానికి చాలా అనువుగా ఉంటుందని చెప్పారు.

మహారాష్ట్ర లోని పూనే, నాసిక్, సాంగ్లి, షోలాపూర్, బారమతి, జున్నర్ లాంటి అనేక ప్రాంతాల్లోని రైతులు ఈ రకాన్ని దాదాపు 1000 ఎకరాల్లో పండించి లాభాలు పొందుతున్నారు. ఎన్‌ఐఎఫ్ వారు దీనిని పిపివి & ఎప్ఆర్ఎ, కొత్తఢిల్లీకి రిజిష్టర్ చెయ్యటానికి దరఖాస్తు చెయ్యటం జరిగింది.

ద్రాక్ష రైతులకి మేలైన నల్ల ద్రాక్ష రకాన్ని అందించిన పూనేకు చెందిన విఠల్ నివృత్తి థొరటాకి ఎన్.ఐ.ఎఫ్. వారు తమ 10వ జాతీయ స్థాయి గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్ల మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలు 2019 కి గాను జాతీయ స్థాయిలో ప్రోత్సాహక పురస్కారంతో సత్కరించారు.

**జాతీయ ప్రోత్సాహక పురస్కారం**

**కాబేజీ, కాలీఫ్లవర్, కూరగాయలకు సోకే చీడపీడలను నివారించేందుకు మూలికా మందు.**

పేరు : **కిషన్ సింగ్,**

నివాసి : **కులు, హిమాచల్ ప్రదేశ్.**

కూరగాయలు సాగు చేసేవారికి ప్రత్యేకించి క్యాబేజీ, కాలీఫ్లవర్ పండించే రైతులకు చీడపీడల ఇబ్బంది బాగా తెలిసే వుంటుంది. అన్ని కాయగూరల కన్నా, కాబేజీ, కాలిఫ్లవర్ రకాలకి ఈ బాధ ఎక్కువేమో అనిపిస్తుంది. కానీ హిమాచల్ ప్రదేశ్, కులు ప్రాంతానికి చెందిన 38 సంవత్సరాల కిషన్ సింగ్ అనే యువ రైతు దీనికొక పరిష్కారం కనుగొన్నాడు. స్వయంగా కూరగాయలు పండించే రైతైన కిషన్ సింగ్ తన పూర్వీకుల నుంచి సంక్రమించిన జ్ఞానానికి తన స్వంత ఆలోచన జోడించి స్థానికంగా లభించే



ఆకులతో గో మూత్రాన్ని కలిపి కాలీఫ్లవర్, క్యాబేజీ మరియు యితర కూరగాయలకు సోకే చీడపీడల నుంచి రక్షణ పొందవచ్చునని నిరూపించాడు.

ఈ చీడపీడల నివారణకు ఇతను స్థానికంగా దొరికే (పేటెంట్ దరఖాస్తు చేసిన కారణంగా వీటి పేర్లు చెప్పటం కుదరదు) చెట్లు, వేర్ల నుండి తీసిన చూర్ణము, యింకొన్ని మొక్కల ఆకుల రసాన్ని, గోమూత్రంతో కలిపి తయారు చేశాడు. పెద్దపెద్ద పొలాలలో కాక చిన్న వ్యవసాయ మళ్ళలో ఇది చాలా బాగా పని చేస్తోంది. దీనిని ఒకసారి తయారు చేసుకొని చల్లని పొడి ప్రదేశంలో 5–6 నెలల వరకు దీని ప్రభావం తగ్గకుండా నిలువ చేసుకోవచ్చు. అధికారులు పరీక్షలు, శోధనలలో ఇటువంటి మందు ఇంతకు ముందు ఎవ్వరూ చేసినట్లు దాఖలాలు లేవు అన్నారు.

వారణాశిలోని, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ వారి ఎంటమాలజీ మరియు అక్రికల్చరల్ జువాలాజీ శాఖ వారిచే ఎన్‌ఐఎఫ్ వారు దీనిపై నిర్ధారణ పరీక్షలు చేయించారు. వారు దీనిని మొదట బెండ పంటపై ప్రయోగించి చూడగా, కాండం తొలిచే పురుగు, రసం పీల్చే పురుగుల నియంత్రణలో బాగా పని చేస్తుందని రుజువైంది. ప్రత్యేకించి ఆకుముడతకు కారణమైన అనేక పురుగులపై యిది ఎంతో బాగా పని చేస్తుందని నిర్ధారించటం జరిగింది. ఇది పంటకి మేలు చేసే కీటకాలపై ఎటువంటి ప్రభావం చూపలేదు. కేవలం హాని చేసే కీటకాలకు వ్యతిరేకంగా మాత్రమే పని చేసింది.

కాయగూరల రైతులకి సస్యరక్షణలో ఎంతో మేలు చేసే మూలికా ఔషధం అందించిన కిషన్ సింగ్‌కు ఎన్.ఐ.ఎఫ్. వారు తమ 10వ జాతీయ స్థాయి గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్ల మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలు 2019 కి గాను 'లెయిమా పోకపం హెలేందర్ సింగ్'ను ప్రోత్సాహక పురస్కారంతో సత్కరించారు.




ఉభయ తెలుగు రాష్ట్రాల రైతాంగానికి 'పల్లెసృజన' అందిస్తున్న మహదవకాశం 'రిచా-2000' కంది విత్తనాల వితరణ. మధ్యప్రదేశ్‌కు చెందిన 'రాజ్‌కుమార్ రాథోడ్' అనే సృజనాత్మక రైతు ఈ అధిక దిగుబడినిచ్చే కంది రకాన్ని అభివృద్ధి చేశాడు. ఏపుగా గుబురుగా పెరిగే ఈ కంది రకం ఆయన వాణిజ్యపరంగా వ్యవసాయం చేయటం ప్రారంభించి 1997లో కనుగొన్నాడు. ఈ కంది మొక్క చాలా ఏపుగా పెరిగి, పచ్చగా పెద్దపెద్ద పూలతో పొడుగాటి ఆకులతో కనిపించింది. దీనిమీద ఆయన ప్రయోగాలు చేసి మంచి ఫలితాల కోసం మొక్క ఏపుగా పెరగటానికి, అధిక దిగుబడి రావటానికి తలలు తుంచేస్తూ వచ్చాడు.

ఎన్.ఐ.ఎఫ్. వారు ఈ విత్తనాన్ని పిపివి & ఎఫ్.ఆర్. యాక్ట్ 2001 ప్రకారం నమోదు చేసి, 2007లో 4వ జాతీయ పునాది స్థాయి పురస్కారంతో 'రాజ్‌కుమార్ రాథోడ్' ను సత్కరించారు.

**రిచా-2000 కంది విత్తనం ప్రత్యేకతలు:**

❀ కంది కాయలు 3 నుండి 4 అంగుళాల పొడవుంటాయి. మిగతా రకాల్లో 2 నుండి 2.5 అంగుళాల పొడవు కాయలు మాత్రమే వుంటాయి.

❀ ఈ కంది తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్నిచ్చేది.

❀ సంవత్సరంలో రెండుసార్లు కోతకు వస్తుంది. మొదటి కోతను కంది కాయలను గుత్తులుగా కోసి నూర్పిడి చేసుకోవాల్సి వుంటుంది. ఎకరాకు 24 క్వింటాళ్ళ వరకు దిగుబడినిస్తుంది.

❀ వర్షాధార పంటగా వేసినా సరే మంచి దిగుబడి వస్తుంది.

❀ యాజమాన్య ఖర్చులు కూడా తక్కువగానే వుంటాయి. తెగుళ్ళు, పురుగుల ధాటిని ఎదుర్కొనే శక్తి కలది.

❀ కంది పప్పు రుచి కూడా బాగా వుందని గత సంవత్సరం పంట పండించిన రైతులు అన్నారు.

❀ విత్తటానికి ఎకరాకు 2 నుంచి 3 కిలోల విత్తనం అవసరమౌతుంది. మిగతా రకాల్లో 8 నుంచి 10 కిలోల విత్తనం అవసరమౌతుంది.

❀ పొలంలో వరుసల మధ్య 6 అడుగుల దూరం, మొక్కల మధ్య 2 అడుగలు లో (6X2)విత్తుకోవాల్సి వుంటుంది.

❀ రిచా-2000 కంది విత్తనాలను జూన్ 15 నుండి జులై 15 లోగా విత్తుకుంటే మంచిది.

❀ పొలం యొక్క బలాన్ని బట్టి, నీటి వసతిని బట్టి ఎకరాకు 15 నుండి 24 క్వింటాళ్ళ వరకు దిగుబడి వస్తుంది.

తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ రకం కందిని విస్తృతంగా సాగు చేయటానికి అనువుగా వుంటుంది. ఈ రకం కంది సాగుచేసి దిగుబడి వచ్చిన విత్తనాలను నేరుగా మార్కెట్‌లో అమ్ముకోకుండా తిరిగి రైతాంగానికి విత్తనంగా అందజేసినచో భవిష్యత్తులో రైతాంగమంతా మంచి దిగుబడులను సాధించటంతో పాటు, మామూలు మార్కెట్ ధరకన్నా ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చు. ప్రతి సంవత్సరం విత్తనాల కోసం దుకాణాల చుట్టూ ఎగబడకుండా రైతులే విత్తనాలను తయారు చేసుకుని, తోటి రైతులకు అందజేసినచో రైతాంగం ఖర్చులు కూడా చాలా వరకు తగ్గుతాయి. ఈ అవకాశాన్ని తెలుగు రాష్ట్రాల రైతాంగం వినియోగించుకుంటారని ఆశిస్తున్నాం. పండించిన రైతులు రూ. 6,300/- క్వింటాల్ చొప్పున అమ్ముకో గలిగామని 'పల్లెసృజన'తో తమ ఆనందాన్ని తెలియజేశారు.

ఈ విత్తనం వేసే రైతులు తమ పంట ఫలితాలు, మీ అనుభవాలు పల్లెసృజనతో పంచుకుంటారని ఆశిస్తున్నాం.

**విత్తనం కావలసిన వారు సంప్రదించండి :**

**పల్లె వీరరాఘవ రెడ్డి, ఫోన్ : 8125799904.**

**సుభాష్ చందర్, ఫోన్ : 9652801700**

## అత్యంత పొడవైన కంకి, అధిక పోషకాలు, దిగుబడులను ఇచ్చే

# 'సుల్కానియా సజ్జలు'

రాజస్థాన్‌కు చెందిన 62 సంవత్సరాల హనుమాన్ రాం అనే రైతు గత 45 సంవత్సరాల నుంచి ఉత్తమమైన గింజల ఎంపిక పద్ధతిలో సజ్జలు పండిస్తున్నాడు. తాను పండించే సజ్జలకి తన గ్రామం పేరే 'సుల్కానియా సజ్జలు' అని పెట్టుకున్నాడు. పొడవైన కంకులు కలిగి వుండి, తియ్యటి గింజలు కలిగి, ఎక్కువ దిగుబడినివ్వటం, కరువు పరిస్థితులను తట్టుకోవటం, ఎక్కువ పశుగ్రాసం ఇవ్వటం ఈ సుల్కానియా సజ్జల ప్రత్యేకత.


హనుమాన్‌రాం తన 4 హెక్టార్ల పొలంలో ఈ 'సుల్కానియా సజ్జ'నే పండిస్తున్నాడు. తనకున్న 4 హెక్టార్లలో 2 హెక్టార్లు విత్తనం కోసం, మిగిలిన రెండు హెక్టార్లలో తన స్వంత వాడకానికి, మిగిలితే అమ్ముకోవటానికి సజ్జలు వేస్తాడు. హనుమాన్‌రాం తాత ముత్తాతలు కూడా ఈ రకమైన సజ్జలనే పండించేవారట. బికనీర్ నుంచి వచ్చిన ఒక ఆధ్యాత్మిక గురువు 300 సంవత్సరాల క్రితం వీరి ముత్తాతకి ఈ విత్తనం ఇచ్చారట! అప్పటినుండి అదే రకాన్ని వీరి కుటుంబం పండిస్తున్నారు. ప్రతి సంవత్సరం పంట వచ్చిన తర్వాత ఆరోగ్యంగా వున్న గింజలను ఏరి, ఎండిన వేపాకులతో కలిపి నిలువ చేస్తాడు. ఈవిధంగా 5 సంవత్సరాల వరకు నిలువ చేసుకోవచ్చు అంటాడితను.

ఈ 'సుల్కానియా' సజ్జ తొలకరి వర్షాలకు విత్తుకునే రకం. ఇది ఇసుకమట్టి నేలలు, నీరు తక్కువగా వున్న ప్రాంతాలలో, సమ ఉష్ణ ప్రాంతాలలో కూడా విత్తటానికి అనువైన రకం. వర్షపాతం తక్కువైన కరువు వాతావరణాన్ని కూడా తట్టుకుంటుంది. విత్తిన తర్వాత కొంత కాలం వర్షం లేకపోయినా ఇది బాగా మొలకెత్తి ఎదగటం దీని ప్రత్యేకత. ఈ లక్షణాలు సాధారణ సజ్జ రకాలలో వుండవు.

ఈ రకం సజ్జ హెక్టారుకు 20 నుండి 25 క్వింటాళ్ళ వరకు దిగుబడి సాధించవచ్చు. పొడవాటి కంకులు, రుచిలో తియ్యదనం, గింజలు ఒత్తుగా వుండటం దీని ప్రత్యేకత. ప్రతి మొక్కకు 6 నుండి 10 కంకులు వస్తాయి. ప్రతి కంకిలో 90 శాతానికి పైగా మంచి బలమైన విత్తనాలే వుంటాయి. విత్తిన 90 రోజులకే పంట కోతకు వస్తుంది. హెక్టారుకు 40 క్వింటాళ్ళ వరకు పశుగ్రాసం లభిస్తుంది.

వర్షాధారం బాగా వుంటే ఈ రకంలో ఇంకా ఎక్కువ ఉత్పత్తి సాధించవచ్చునని శాస్త్రవేత్తలు అభిప్రాయ పడ్డారు. ఇది సాధారణ రకంకన్నా ఎక్కువగా చీడ పీడలను తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలలో క్షేత్ర స్థాయిలో జరిపిన పరిశోధనా ఫలితాలను బట్టి చూస్తే వర్షాభావ పరిస్థితులలోనే మంచి ఫలితాలను ఇస్తున్న ఈరకం





Bold seeds of *Sulkhaniyabajra*






ఇతర కంకులకు, సుల్కానియా కంకులకు గల తేడా

కొద్దిగా వర్షాలు ఎక్కువున్న ప్రాంతాలలో మరింత మెరుగైన ఫలితాలు ఉంటాయని అంటున్నారు.

గతంలో ఒకసారి సిల్కానియా గ్రామంలో 'సుల్కానియా సజ్జలు' పండించే రైతుల సదస్సును ఏర్పాటు చేయగా చుట్టుప్రక్కల గ్రామాలనుండి సుమారు 40 మంది రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు, సెంటర్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ నుండి నిష్ణాతులు హాజరయ్యారు. వారిముందు రైతులు హనుమాన్ రాం రూపొందించిన ఈ సజ్జ రకం ఇతర రకాల విత్తనాల కన్నా చాలా మేలైనవని, అధిక దిగుబడిని ఇస్తున్నాయని, చీడ పీడలను బాగా తట్టుకోగలవని, తాము కూడా దాదాపు 30 సంవత్సరాల నుండి ఆ విత్తనాలే వేస్తున్నామని వెల్లడించటం జరిగింది. వచ్చిన అధికారులు, శాస్త్రవేత్తలు కూడా పండించిన పంటని పరిశీలించి, పొడవైన కంకులను గుర్తించి, మేలు రకం విత్తనాల రుచి చూసి, తాము చూసిన అనేక రకాలకన్నా ఇవి ఉత్తమమైనవని తేల్చి చెప్పారు.

సుల్కానియా గ్రామం చుట్టుప్రక్కల చురు జిల్లాలో 100-120 కి.మీ. పరిధిలో రైతులకి ఈ విత్తనాలు సరఫరా చేశాడు హనుమాన్‌రాం. కొందరు రైతులకి ఈ విత్తనాలు అందజేయగా చాలా బాగున్నాయని, బైట మార్కెట్‌లో లభించే హైబ్రిడ్ విత్తనాలకన్నా ఇవి ఎన్నోరెట్లు ఉత్తమంగా వున్నాయని రైతులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

వారసత్వంగా వచ్చిన విత్తనాల్లో మరింత ఉత్తమమైన విత్తనాన్ని అభివృద్ధి చేసి రైతాంగానికి అందిస్తున్న హనుమాన్‌రాం కు ఎన్.ఐ.ఎఫ్. వారు 2017 మార్చిలో రాష్ట్రపతి భవన్, ఢిల్లీలో జాతీయ స్థాయి బహుమతితో సత్కరించారు. ఈ సందర్భంగా 'పల్లెసృజన' బృందం ఆయనను స్వయంగా అభినందించింది.

విత్తనాలు కావలసిన వారు

**వీరరాఘవ రెడ్డి, ఫోన్ : 8125799904 ని సంప్రదించండి.**

**సుభాష్ చందర్, ఫోన్ : 9652801700**


## 'పల్లెసృజన' లో ప్రతి శనివారం "రైతు సదస్సు"

### రైతులకు, ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్.పి.ఓ.) సభ్యులకు ఆహ్వానం

'పల్లెసృజన – క్రియేటివ్ మైండ్స్' **FPO** సభ్యుల కొరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న "రైతుల కోసం రైతులు చేసిన గ్రాస్ రూట్స్ ఇన్నోవేషన్ల పై సదస్సు" ను ప్రతి శనివారం నిర్వహించ బడుతున్నది. ఈ సదస్సులో రైతుల సమస్యలకు సరళమైన, అందుబాటులో వుండే యాంత్రిక పరిష్కారాలు, విత్తనాలు, మొక్కలు, పశు మరియు మానవ ఆరోగ్యానికి చెందిన సూచనలు, ఆయుర్వేద పురుగు మందులు లాంటి రైతులు ఆవిష్కరించిన జ్ఞానము..... ఇవన్నీ ప్రదర్శించబడతాయి. మీ సమస్యలను చర్చించి వాటికి పరిష్కారాలు సాధించటానికి ప్రయత్నాలు జరుగుతాయి. ఈ సదస్సుకు ఎఫ్.పి.ఓ. సభ్యులు, రైతులు అందరూ ఆహ్వానితులే. వ్యవసాయంలో శ్రద్ధ వున్న ఎవరైనా ఈ సదస్సుకు ఆహ్వానం.

సదస్సుకు రావాలి అనుకున్న వారు ముందుగా మీ పేరు నమోదు చేసుకో గలరు. కరోనా వైరస్ ప్రమాదం దృష్ట్యా కేవలం 30 మందికి మించకుండా పాల్గొన వచ్చు. మీరు మీ పేరు నమోదు చేసుకున్న తర్వాత మా తరుపున నిర్ధారించిన వారు మాత్రమే పాల్గొనాల్సి వుంటుంది. అందరి సహకారాన్ని కోరుతున్నాం.

సదస్సు నిర్వహించే స్థలము :

**'పల్లెసృజన' కార్యాలయము, ప్లాట్ నెం. 77, రోడ్ నెం. 3, వాయుపురి, సైనిక్‌పురి, సికింద్రాబాద్.**

**సమయం : ఉ. గం. 10-30 నుండి మ. 1-30 గం.ల వరకు.**

**వివరాలకు సంప్రదించండి : సుభాష్ చందర్, ఫోన్ : 9652801700**

# మీ సమస్య - పల్లెసృజన పరిష్కారం

(గత సంచిక తరువాయి)

**013. ఎత్తుగా పెరిగిన పంటల్లో పురుగు మందు పిచికారి కోసం అభివృద్ధి చేసిన ట్రాక్టర్:**

సమస్యను అందించిన వారు : **ప్రకాశం జిల్లా ఇంకొల్లు ప్రాంత రైతులు.**

పరిష్కరించిన ఇన్నోవేటర్ : **షేక్ బుడేసాబ్ (2018), ఇంకొల్లు.**

**ట్రాక్టరును 3 అడుగుల ఎత్తు పెరిగేలా చేయటంతో ఎత్తుగా పెరిగిన మిరప, ప్రత్తి పంటల్లో పంటకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పురుగు మందు పిచికారి చేయటం, అంతర సేద్యాలు చేసుకోవడం జరిగుతోంది. ట్రాక్టరుకు అంత ఎత్తు పెంచినా కూడా బ్యాలెన్స్ తప్పి ట్రాక్టరు తిరగబడటం, నడపటంలో ఇబ్బందులు లాంటి అసౌకర్యాలు లేకుండా తయారు చేయబడి రైతుల మన్ననలు పొందింది. ఇప్పటికే 50కి పైగా ట్రాక్టర్లను అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతులు సంతోషంగా వినియోగించు కుంటున్నారు. ఇలా చేయటం వల్ల రైతుకు వేలాది రూపాయల ఖర్చు మిగిలిపోతోంది.**



**014. దేవుళ్ళను ఊరేగించే రథాలకు బ్రేకులు:**

సమస్యను అందించిన వారు : **ప్రకాశం జిల్లా ఒంగోలు లోని సాయిబాబా దేవాలయ పాలకవర్గం.**

పరిష్కరించిన ఇన్నోవేటర్ : **ఖాదర్ మస్తాన్ (2018)**

**సాధారణంగా దేవుళ్ళ ఊరెరిగింపుకు ఉపయోగించే రథాల ప్రయాణాన్ని ఆపేందకు 'తెడ్లు' వేయటం ద్వారా రథం యొక్క వేగాన్ని నియంత్రించే వారు. ఇది నిష్ణాతులైన వారు మాత్రమే**



**చెయ్య గలరు. లేకుంటే ప్రమాదాలకు దారి తీస్తాయి. ప్రస్తుతం అలాంటి నిష్ణాతులు లభించటం కష్టం కావటంతో ఈ సమస్యను ఇన్నోవేటర్‌కు తెలియజేశారు. ఇన్నోవేటర్ తెడ్లు వేయ వలసిన అవసరం లేకుండా ఒక ఇనుప చువ్వను లాగితే నిలిచిపోయేలా రథానికి బ్రేకులు ఏర్పాటు చేయటం జరిగింది. 2019 నుండి ఈ విధానం పని చేస్తోంది.**

**015. క్వారీలలో లారీలకు ఇంధనం నింపేందుకు మొబైల్ వాహనం:**

సమస్యను అందించిన వారు : **ప్రకాశం జిల్లా క్వారీ యజమానులు.**

పరిష్కరించిన ఇన్నోవేటర్ : **ఖాదర్ మస్తాన్ (2019), ఒంగోలు**

**క్వారీలలో ఎన్నో టిప్పర్ వాహనాలతో పని చేసుకుంటూ డీజిల్ అయిపోయిన వెంటనే పట్టణానికి వెళ్ళి ఇంధనం నింపుకొని రావాలంటే అనవసరపు ఖర్చు. డ్రమ్ములలో తెచ్చుకుని వాహనానికి ఇంధనం నింపుకోవాలన్నా కొంత ఖర్చు, శ్రమతో కూడుకున్న పని. ఈ సమస్యల పరిష్కారానికి ఒక ఇంధనం సరఫరా చేసే ఆధునిక వాహనాన్ని తయారు చేయటంతో ఒక వ్యక్తి ఆ ప్రాంతంలోన్ని అన్ని క్వారీలకు వెళ్ళి వారి వాహనాలకు ఇంధనం నింపి వస్తూ వుంటాడు. ఇలా చేయటం వల్ల యజమానులకు ఎంతో వృధా ఖర్చు మిగిలి పోయినట్లయింది. క్వారీలో నుంచి వాహనాలు పట్టణాలకు ఇంధనం కోసం వెళ్ళ వలసిన అవసరం లేకుండా మరింత ఎక్కువ సమయం పని చేసే అవకాశం కలిగింది.** ●


(వచ్చే సంచికలో మరికొన్ని సమస్యలు – పరిష్కారాలు)

ఫొటో వార్తలు

# పేటెంట్లు సంపాదించిన 'పల్లెసృజన' ఇన్నోవేటర్లు



ఇన్నోవేటర్ : గురుమూర్తి



INTELLECTUAL PROPERTY INDIA
PATENTS | DESIGNS | TRADE MARKS
GEOGRAPHICAL INDICATIONS

सत्यमेव जयते
भारत सरकार
GOVERNMENT OF INDIA
पेटेंट कार्यालय
THE PATENT OFFICE
पेटेंट प्रमाणपत्र
PATENT CERTIFICATE
(Rule 74 Of The Patents Rules)

क्रमांक : 044117950
SL No :

| | | |
|---|---|---|
| पेटेंट सं. / Patent No. | : | 333345 |
| आवेदन सं. / Application No. | : | 2673/CHE/2007 |
| फाइल करने की तारीख / Date of Filing | : | 16/11/2007 |
| पेटेंटी / Patentee | : | G. GURUMURTHY CHETTY |

प्रमाणित किया जाता है कि पेटेंटी को उपरोक्त आवेदन में यथाप्रकटित BOREWELL CASING PIPE DRILLER नामक आविष्कार के लिए, पेटेंट अधिनियम, १९७० के उपबंधों के अनुसार आज तारीख 16th day of November 2007 से बीस वर्ष की अवधि के लिए पेटेंट अनुदत्त किया गया है।

It is hereby certified that a patent has been granted to the patentee for an invention entitled BOREWELL CASING PIPE DRILLER as disclosed in the above mentioned application for the term of 20 years from the 16th day of November 2007 in accordance with the provisions of the Patents Act,1970.

INTELLECTUAL PROPERTY INDIA
PATENTS | DESIGNS | TRADE MARKS
GEOGRAPHICAL INDICATIONS

अनुदान की तारीख : 27/02/2020
Date of Grant

पेटेंट नियंत्रक
Controller of Patent

टिप्पणी - इस पेटेंट के नवीकरण के लिए फीस, यदि इसे बनाए रखा जाना है, 16th day of November 2009को और उसके पश्चात प्रत्येक वर्ष में उसी दिन देय होगी।
Note. - The fees for renewal of this patent, if it is to be maintained will fall / has fallen due on 16th day of November 2009 and on the same day in every year thereafter.








చిత్తూరు జిల్లా, పలమనేరు ప్రాంతానికి చెందిన రైతు ఇన్నోవేటర్ గురుమూర్తి శెట్టి (బాబు) రూపొందించిన బోరుబావిలో నీటి ఊట వృద్ధి చెందటానికి ఒక పరికరాన్ని తయారు చేశాడు. బావియొక్క కేసింగ్ పైప్‌కు అక్కడక్కడా రంధ్రాలు వెయ్యటం వలన బావిలోకి నీరు కేవలం క్రిందనుండే కాక, మధ్య ఎక్కడైనా నీరు ఊట ప్రవాహం వున్నట్లయితే ఆ నీరు కూడా చేరటం వలన రైతుకు బోరుబావిలో నీరు తక్కువగా వుంది ఒది అన్న విచారం లేకుండా సమృద్ధిగా నీరు అందే అవకాశం వుంటుంది.
గురుమూర్తి కనిపెట్టిన ఈ పరికరానికి భారత ప్రభుత్వం పేటెంటును జారీ చేసింది. ఈ పరికరాన్ని ఉపయోగించుకుని ఇప్పటికే వేలాది మంది రైతులు తమ బోరు బావుల్లో నీటిని పెంచుకోవటం జరిగింది.





INTELLECTUAL PROPERTY INDIA
PATENTS | DESIGNS | TRADE MARKS
GEOGRAPHICAL INDICATIONS

सत्यमेव जयते
भारत सरकार
GOVERNMENT OF INDIA
पेटेंट कार्यालय
THE PATENT OFFICE
पेटेंट प्रमाणपत्र
PATENT CERTIFICATE
(Rule 74 Of The Patents Rules)

क्रमांक : 044118392
SL No :

| | | |
|---|---|---|
| पेटेंट सं. / Patent No. | : | 334643 |
| आवेदन सं. / Application No. | : | 2812/CHE/2009 |
| फाइल करने की तारीख / Date of Filing | : | 16/11/2009 |
| पेटेंटी / Patentee | : | Shaik Mohammed Ishfaq |

प्रमाणित किया जाता है कि पेटेंटी को उपरोक्त आवेदन में यथाप्रकटित GAS SUPPLY REGULATING SYSTEM नामक आविष्कार के लिए, पेटेंट अधिनियम, १९७० के उपबंधों के अनुसार आज तारीख 16th day of November 2009 से बीस वर्ष की अवधि के लिए पेटेंट अनुदत्त किया गया है।

It is hereby certified that a patent has been granted to the patentee for an invention entitled GAS SUPPLY REGULATING SYSTEM as disclosed in the above mentioned application for the term of 20 years from the 16th day of November 2009 in accordance with the provisions of the Patents Act,1970.

INTELLECTUAL PROPERTY INDIA
PATENTS | DESIGNS | TRADE MARKS
GEOGRAPHICAL INDICATIONS

अनुदान की तारीख : 13/03/2020
Date of Grant

पेटेंट नियंत्रक
Controller of Patent

टिप्पणी - इस पेटेंट के नवीकरण के लिए फीस, यदि इसे बनाए रखा जाना है, 16th day of November 2011को और उसके पश्चात प्रत्येक वर्ष में उसी दिन देय होगी।
Note. - The fees for renewal of this patent, if it is to be maintained will fall / has fallen due on 16th day of November 2011 and on the same day in every year thereafter.



ఇన్నోవేటర్ : ఇక్ష్వాక్





తెలంగాణ రాష్ట్రంలోని జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన 'ఇక్ష్వాక్' అనే ఇన్నోవేటర్ గ్యాస్ స్టౌ పేలి మరణిస్తున్న వారి గురించి మదన పడి, వంటపని అయిపోగానే గ్యాస్ స్టౌ ఆఫ్ చేసిన వెంటనే గ్యాస్ సిలిండర్ వద్ద కూడా వున్న బిరడా మూసుకు పోయేలా (గ్యాస్ సప్లయ్ రెగ్యులేటింగ్ సిస్టం) ఒక పరికరాన్ని తయారు చేశాడు. దీనివల్ల ఎంతో మంది జీవితాలు గ్యాస్ స్టౌ ప్రమాదాలకు గురి కాకుండా కాపాడిన ఈ ఇన్నోవేషన్‌కు భారత ప్రభుత్వం పేటెంటు మంజూరు చేసింది.



# జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి
రెడీ టు సేల్' ప్రచురణ సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

## పొలాన్ని చదును చేసి అదనపు మట్టిని టిప్పర్‌లో నింపే యంత్రం

**సమస్య – పరిష్కారం :**

చదునుగా లేని వ్యవసాయ భూములలో పంట వేయటం కష్టం. సాధారణంగా వర్షాలకు భూమి కోసుకు పోవటం ద్వారా పొలాల్లో ఎత్తు పల్లాలు ఏర్పడుతాయి. అటువంటి సందర్భాలలో ఎక్కువైన, ఎత్తుగా వున్న మట్టిని త్రవ్వి తీసి, పొలంలో తగ్గు వున్నచోట కానీ లేదా బయట వేయాల్సి వుంటుంది. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న పని. దీనికి చాలామంది కూలీలు, చాలా సమయం పడుతుంది. ఈ సమస్యకి పరిష్కారంగా పంజాబ్‌కు చెందిన 'కుల్దీప్ సింగ్ మరియు రేషమ్ సింగ్'లు వేరువేరుగా భూమిని త్రవ్వి టిప్పర్లోకి నేరుగా ఎత్తి పోసే యంత్రాలను రూపొందించారు.



ఈ యంత్రాలతో పొలాలను చదును చేయటమే కాక, ఎక్కువగా వున్న మట్టిని టిప్పర్‌లోకి ఎత్తి తక్కువగా వున్నచోట వేయటం కాని, లేదా బయటకు తీసుకువెళ్ళి పడవేయటం కాని సులభంగా చేసుకోవచ్చు. రైతులకు ఎంతో సమయం, ఖర్చు ఆదా అవుతుంది.

**పరికరం :**

ఈ మట్టిని త్రవ్వి టిప్పర్‌లో నింపే పరికరం ట్రాక్టర్‌కు అనుసంధానం చేసుకోవాల్సి వుంటుంది. ఇది భూమిని త్రవ్వి కన్వేయర్ బెల్టు ద్వారా నేరుగా టిప్పర్‌లోకి పంపుతుంది. ఇందులో త్రవ్వే విభాగం కాకుండా రెండు కన్వేయర్ బెల్టులు వుంటాయి. మొదటిది మట్టిని పైకి ఎత్తటానికి, ఎత్తిన మట్టిని టిప్పర్‌లోకి వేసేది రెండోది. ఇది ఒకసారి 4 అంగుళాల లోతువరకు భూమిని త్రవ్వగలదు.








**సాంకేతిక వివరాలు :**

- రెండు నిమిషాలలో 11-6-2.25 అడుగుల సైజు టిప్పర్‌ను మట్టితో నింపగలదు.
- 50 హార్స్‌పవర్ శక్తిగల ట్రాక్టర్‌కు దీన్ని అనుసంధానం చేసుకోవాల్సి వుంటుంది.
- గంటకి 5 నుండి 6 లీటర్ల డీజిలు ఖర్చవుతుంది.
- ఒకేసారి 4 అడుగుల వెడల్పులో, 4 అంగుళాల లోతు భూమిని త్రవ్వి తీసి 8.5 అడుగుల ఎత్తు నుండి టిప్పర్‌లోకి పడేయ గలదు.

**ముఖ్యాంశాలు :**

- కాలువలు త్రవ్వటానికి, రోడ్లు వేయటానికి, ఇళ్ళు కట్టడానికి ఎంతో అనువైన యంత్రం.
- సరాసరిన రోజుకి 150 టిప్పర్‌ల మట్టిని త్రవ్వి తీయగలదు.

**పురస్కారాలు :**

- 2013లో జరిగిన ఎన్‌ఐఎఫ్ వారి 7వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో బహుమతిని ఇన్నోవేటర్లు సంయుక్తంగా పొందారు.

## విత్తనాలు నాటి ఎరువులు వేసే చేతి పరికరం

**సమస్య - పరిష్కారం :**

వ్యవసాయంలో విత్తనాలు వేయటమనేది చాలా ముఖ్యమైన కార్యక్రమం. సరైన సమయంలో, సరైన పద్ధతిలో విత్తనాలు నాటకపోతే మొత్తం పంట దెబ్బతినే ప్రమాదముంది. దీనికి రైతులు వివిధ రకాల పద్ధతులను వాడుతూ వుంటారు. స్థితిమంతులైన రైతులు ట్రాక్టర్లు వాడినా, ఎక్కువ సంఖ్యలో వుండే పేద రైతులు చేతితో విత్తనాలు నాటడం కష్టమైన పనిగానే వుంటుంది. సాంప్రదాయ పద్ధతిలో చేతులతో విత్తనాలు నాటడానికి మనిషి వంగి, చేతితో గుంత చేసి, విత్తనం వేసి మళ్ళీ మట్టిని పూడ్చవలసి వుంటుంది. మరళా రెండవ విత్తనం వేయటానికి ఇదే పద్ధతి అవలంభించాలి. ఇలా కొన్ని వేలు, లక్షల్లో విత్తనాలు వేయాల్సి వుంటుంది. ఇదంతా ఎంతో శ్రమతో కూడుకున్న పని, ఇలా చేయటం వల్ల నడుం నొప్పితో చాలా ఇబ్బంది పడ్డ రైతులు, కూలీలు కూడా ఉన్నారు. ఈ సమస్య పరిష్కారానికి మనిషి వంగి పని చేయాల్సిన అవసరం లేకుండా, నిలబడే గుంత చేసి, విత్తనం వేసి, పూడ్చేసేలా ఒక పరికరాన్ని తయారు చేశాడు గుజరాత్‌కు చెందిన 'మన్సుక్ భాయ్ ఝగాని'.

**పరికరం :**

ఈ పరికరం ఒక గొట్టం రూపంలో వుండి, క్రింది భాగంలో భూమిలోకి చొచ్చుకొని పోయే విధంగా మొనదేలి వుంటుంది. పై భాగంలో విత్తనాలు, ఎరువులు వేసుకోవటానికి అనువుగా ఒక పెట్టెను ఏర్పాటు చేసి వుంటుంది. ఈ గొట్టంలో స్ప్రింగు అమర్చబడిన ఒక ఇనుప కడ్డీ వుంటుంది. అది పైన ఏర్పాటు చేసిన ఒక లివర్‌ను నొక్కినపుడు విత్తనం డబ్బా తెరుచుకుని విత్తనం నేలలోకి దిగుతుంది, దాన్ని పైకి గుంజి కాలితో మట్టిని మూసివేస్తే సరిపోతుంది. ఇదేవిధంగా ఎరువును కూడా వేసుకోవచ్చు.



సాంకేతిక వివరాలు :

- మనిషి వంగకుండా పని చేయటానికి వీలుగా ఉంటుంది.
- ఎంత లోతు అవసరమనుకుంటే అంత లోతుగా భూమిలోకి చొప్పించవచ్చు.

ముఖ్యాంశాలు :

- దీనితో పని చేయటం చాలా సులువు.
- సమయము, కూలీల ఖర్చులు ఆదా చేసుకోవచ్చు.
- శారీరక శ్రమ చాలా తక్కువ.
- ఒకే రకంగా విత్తనం వేయటం వలన మొలక శాతం పెరిగే అవకాశముంటుంది.
- విత్తనాలు, ఎరువులు వృధా కావు.
- తక్కువ ఖర్చులో పనైపోతుంది.

కావాలనుకున్నవారు సంప్రదించండి:

పల్లెసృజన, ఫోన్ : 040-27111959,
సెల్ : 96528 01700 (సుభాష్ చందర్)

# సమస్యలకు ఆహ్వానం

'పల్లెసృజన' ఇంతవరకు సమాజంలోని సమస్యలకు తయారుగా వున్న పరిష్కారాలు (ఇన్నోవేషన్‌లను) వెతికి, వెలుగులోకి తీసుకు రావడానికి స్వచ్ఛందంగా గత పదిహేను సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నది. వాటివల్ల పునాది స్థాయి ఇన్నోవేటర్ల సృజనాత్మక శక్తి వెలుగులోకి రావటంతో పాటు, ఎంతోమందికి శారీరకంగా, ఆర్థికంగా, సమయం పరంగా ఎంతో లాభం చేకూరింది. అంతే కాక పునాది స్థాయి ఇన్నోవేషన్లు ఎన్నో అందుబాటులోకి రావటం, గ్రామాల్లోనే ఎంతోమందికి ఉపాధి లభించటం జరిగింది.

గత 16 యేళ్ళ ఈ ప్రయాణంలో పరిష్కారాలు వెతికిన అనుభవంతో సమాజంలో వున్న సమస్యలను కూడా వెతికి పల్లెసృజన కుటుంబంలో వున్న ఇన్నోవేటర్ల ద్వారా పరిష్కారాలు చేయిస్తే సమాజానికి ఇంకా లాభం చేకూరుతుందని భావించాం. ఈ ప్రయత్నంలో మీ సమస్యలను మీవద్దనుండి సేకరించాలని నిర్ణయించుకున్నాం.

గ్రామాల్లో మీరెవరైనా వ్యక్తిగతంగా లేదా నలుగురికీ సంబంధించిన ఏదైనా సమస్యకు పరిష్కారం వుంటే బావుంటుంది అనుకుంటున్నారా? అయితే అటువంటి సమస్యలను క్రింద ఇచ్చిన వాట్స్ యాప్ నంబర్లకి పంపగలరు. ఎన్ని సమస్యలైనా పంపవచ్చు. పరిష్కారాలను మా ఇన్నోవేటర్ల సహాయ సహకారాలతో వెతికే ప్రయత్నాలను, వాటి ప్రగతిని మీకు 'పల్లెసృజన' పత్రిక ద్వారా తెలియజేస్తూ వుంటాము.

**-ఎడిటర్**

**వాట్స్ యాప్ నంబర్లు :**
**బ్రిగేడియర్ గణేశం, 9866001678,**
**సుభాష్ చందర్, 9652801700**



# ఇతర రాష్ట్రాల పల్లె జ్ఞానం

**311210**

**పాడి పశువులలో వచ్చే పొదుగువాపు వ్యాధికి గృహ వైద్యం :**

పాడి పశువులలో అరుదుగా సోకే 'పొదుగువాపు వ్యాధి' సరైన సమయంలో సరియైన చికిత్స చేయకపోతే పశువుకే ప్రమాదంగా పరిణమిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువు పొదుగు వాచిపోయి భరించరాని నొప్పితో కదలలేక, నించోలేని పరిస్థితి ఏర్పడుతుంది. పాలలో చీము, నెత్తురు కూడా వస్తాయి. ఈ వ్యాధికి గుజరాత్‌కు చెందిన సబర్‌కాంత జిల్లాలో నివసించే దీశా తాలూకాకు చెందిన 'వల్లభాయ్ బేచార్ భాయ్ పార్మర్' అనే రైతు సాధారణంగా ఇంట్లోనే దొరికే వస్తువులతో చక్కటి మందు కనిపెట్టాడు. ఈయన కేవలం అరటి కాయలు, నిమ్మకాయలతో ఈ వైద్యం చేస్తూ వుంటాడు.

2 కిలోల అరటి కాయలు, ఒక కిలో నిమ్మకాయలు, 50 గ్రాముల స్పటిక తీసుకొని అన్నింటినీ కలిపి మెత్తగా రుబ్బి ఆ మిశ్రమాన్ని రోజుకు రెండుసార్లు పశువుకు తినిపించాలి. ఇలా మూడు రోజులు చేస్తే మంచి ఫలితం వుంటుందని చెబుతున్నారు.




Source: www.fotosearch.com/CSP151/k59326376/

**311211**

**పశువులలో పారుకునే వ్యాధి నివారణకు మూలికా వైద్యం :**

సాధారణంగా వర్షాకాలంలో కొన్ని రకాల గడ్డి



మొక్కలు తిన్నపుడు పశువులు పేడ గట్టిగా వేయక పారుకోవడం (విరోచనాలు) రైతులు సాధారణంగా గమనిస్తునే వుంటారు. దీనికి మార్కెట్‌లో రకరకాల మందులు వున్నప్పటికీ గుజరాత్‌కు రాష్ట్రంలోని 'ఆరావలి' జిల్లా, మేఘరాజు తాలూకా, మూన్షివాడి ప్రాంతానికి చెందిన 'రాంజీ భాయ్ భేమాజీ భాయ్ పార్మార్' అనే రైతు అందరికీ అందుబాటులో వుండే చిట్కా ఒకటి తెలియజేస్తున్నాడు.

దీనికి ఆయన 'మారేడు' చెట్టు ఆకులు చాలు అంటాడు. ఒక కిలో మారేడు చెట్టు ఆకులు తీసుకొని, మెత్తగా దంచి, రెండు లీటర్ల నీటిలో బాగా కలిపి కొద్దిసేపటి తర్వాత వడకట్టి ఒక్కొక్క లీటర్ చొప్పున రెండు మూడుసార్లు తాగిస్తే పశువు పారుకోవడం తగ్గిపోతుంది అంటాడీయన.

**311215**

**కీటకాల నుండి పంట సంరక్షణ కొరకు ప్రకృతి చిట్కా :**

ప్రపంచంలో ప్రకృతి చాలా విచిత్రమైనది. పంటలని రక్షించటానికి, పంటలకి హాని చెయ్యడానికి కూడా దోహదకారి అయ్యే మూలికలను ప్రకృతే ఇచ్చింది. ఉదాహరణకి హిమాచల్ ప్రదేశ్ 'కులు' ప్రాంతానికి చెందిన 'సేతూరాం' అనే రైతు తన స్వానుభవం చెబుతున్నాడు. ఆయన తన పొలానికి హాని చేసే కీటకాల నుండి రక్షణ పొందటం కోసం 'బంగు' ఆకులను ఎండబెట్టి, వాటిని పొడి చేసి, దానిలో బంగు గింజల నుండి తీసిన ఒక లీటర్ నూనెలో




కలిపి ఎండ వున్నపుడు పంటపై పిచికారి ఎటువంటి పురుగైనా చనిపోతుంది అంటాడు.

311217

పంటలను ఆశించే కీటకాల నివారణకి సులభమైన మూలికా పురుగు మందు :

రైతు పంట వేయటం ఒకయెత్తయితే, దానిని వివిధ రకాల కీటకాల నుండి రక్షించుకోవడం మరోయెత్తు అవుతోంది. మార్కెట్‌లో వివిధ రకాల కీటకాలకి ఎన్నో రకాల మందులు అందుబాటులో వున్నాయి. అలా అవసరం లేకుండా మనకు అందుబాటులో వుండే ఒకే మూలికతో పురుగులు కీటకాల నుండి పంటలకి రక్షణ కల్పించవచ్చు అంటాడు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం లోని కులు ప్రాంతం లోని 'మఝూన్'లో నివసించే "ఛత్రామ్" అనే రైతు.

ఈయన "వస" దుంప లేక కొమ్ములను మెత్తటి పొడిగా చేసుకుని, ఒక లీటర్ నీటికి 10 గ్రాముల పొడి చొప్పున కలిపి పంటలపై బాగా ఎండగా వున్నపుడు పిచికారి చేస్తే ఏ పంటనైనా ఆశించే దాదాపు అన్ని రకాల కీటకాలు నశిస్తాయి. తెల్లదోమ, పచ్చదోమ లాంటివి కూడా పంటలను ఆశించవు అంటాడీయన. ఈ పద్ధతిని ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలో విరివిగా వాడుతున్నట్లు తెలుస్తోంది.

311029

ఆకుముడత నివారణకు వంటింటి చిట్కా :

ఆకుముడత తెగులు సాధారణంగా చాలా రకాల పంటలకు వస్తుంది. ముఖ్యంగా మిరప పంట పండించే రైతులకు ఇది పెద్ద తలనొప్పిగా తయారైంది. ఈ తెగులు సోకిన మొక్క ఎదుగుదల లేక క్షీణించి, క్రమేపీ నశించిపోతుంది. దీన్ని నివారించడానికి మార్కెట్‌లో చాలా రకాల మందులు ఉన్నా అవన్నీ రసాయన కీటక నాశనులు కనుక మొక్కకు ఎంత మేలు చేస్తాయో ఆ పైన పర్యావరణానికి మనుషులకు కూడా ఎంతో కీడు చేస్తాయి. ఈ తెగులు నివారణకు గుజరాత్ రాష్ట్రంలో చాలా సులువైన వంటింటి చిట్కాను వాడుతారు.

ఒక లీటరు ఆవు పాలలో 50 గ్రాముల పసుపును బాగా కలిపి, కొంతసేపటి తర్వాత మొక్కలమీద పిచికారి చేస్తే చాలా మంచి ఫలితం వుంటుంది. దీనికి అనుభవజ్ఞులు జోడించిన మరొక చిట్కా ఏమిటంటే, పసుపును పాలలో కలిపే ముందు నీటిలో కలిపి వకట్టిన తర్వాత ఈ ద్రావకాన్ని పాలలో కలిపితే పిచికారి చేసేటపుడు నాజిల్‌కు అడ్డం రాకుండా పని సులువుగా జరుగుతుంది. ●

## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం

దేశవ్యాప్తంగా పునాదిస్థాయి ఇన్నోవేటర్లు (గ్రామీణ శాస్త్రవేత్తలు) తయారు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఈప్రదర్శనను చూస్తే వారికి అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని లాభకరంగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు, దేశీయ జ్ఞానానికి చేయూతను అందించిన వారవుతారు. మీ సమస్యలను పల్లెసృజనతో చర్చించవచ్చు.


సోలార్ సెల్ ఛార్జర్


వివిధ రకాల శుభ్రపరిచే సేంద్రియ ద్రావణాలు


శ్రీశైలం

హైదరాబాద్ వచ్చినపుడు 'పల్లెసృజన' కార్యాలయాన్ని తప్పక దర్శించండి.
ముందుగా మా కార్యాలయానికి సందేశాన్నిస్తే మీ సందర్శనను అర్థవంతంగా చేస్తాం.

'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :

77, రోడ్ నెం. 3, వాయుపురి, సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959, సెల్ : 96528 01700.

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

స్వయంప్రతిపత్తి గల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము.

National Innovation Foundation-India



ఆకాశాన్ని అందుకోవాలన్న ఆశ....

## జాతీయ 13 వ ద్వైవార్షిక పోటీలు

**పునాది స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు**

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.) తన 12వ జాతీయ ద్వైవార్షిక పోటీలకు గాను ఎవరి సహాయమూ లేకుండా రూపొందించిన పునాది స్థాయికి చెందిన సాంకేతిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞానం గురించిన దరఖాస్తులను కోరుతున్నది. ఈ ఇన్నోవేషన్లను రైతులు, కళాకారులు, చేతివృతుల వారు, జాలర్లు, మహిళలు వ్యక్తిగతంగా కాని, సామూహికంగా కాని పంపవచ్చు. మహిళలు, మురికి వాడల్లో నివసించే వారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, విద్యార్థులు, స్థానిక సమాజాలకి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ సృజనలు వ్యవసాయం (పనిముట్లు, యంత్రములు, కొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలైనవి), గృహోపకరణాలు, రవాణా, శక్తి (ఎనర్జీ), ఉత్పత్తి/ పరిరక్షణ, పని భారాన్ని తగ్గించటము, మూలికా వైద్యము (మానవులు మరియు జంతువులు) మొదలైన వాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని, ఎక్కువ కాలం మనగలిగి, పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆలోచనలు లేదా నమూనాలు బయటివారి సహాయము/ పర్యవేక్షణ లేకుండా తాము స్వంతంగా తయారు చేసినవై, ఇతరుల నుండి ఎటువంటి సాంకేతిక సలహాలు తీసుకోకుండా రూపొందించినవై ఉండాలి. మహిళల కొరకు మహిళలచే, వికలాంగుల కొరకు వికలాంగులచే రూపొందించబడిన ఇన్నోవేషన్లు, ఉత్తమమైన సాంకేతిక జ్ఞానానికి ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వబడుతాయి.

ఉత్తమమైన వాటిగా గుర్తించ బడిన వాటిలో జాతీయ మొదటి **బహుమతిగా రూ. 5,00,000, జాతీయ రెండవ బహుమతిగా రూ. 3,00,000, జాతీయ మూడవ బహుమతిగా రూ. 1,00,000లను వివిధ వర్గాలలో ఇవ్వబడును.** జీవిత కాలపు సాఫల్యత పురస్కారం క్రింద రూ. 7,50,000లు గొప్ప ఇన్నోవేటర్‌కు లేదా ఇన్నోవేషన్లనే జీవితంగా ఏర్పరచుకొన్న వారికి ఇవ్వబడును. అంతే కాదు ప్రోత్సాహక బహుమతి క్రింది రూ. 10,000లను వివిధ వర్గాలలో ఎన్నుకోబడిన ఇన్నోవేషన్లు, సమాజ శ్రేయస్సుకు, పర్యావరణానికి తోడ్పడ్డ వాటికి ఇవ్వబడును.

ఇవే కాక పునాది స్థాయిలో సాంకేతిక విజ్ఞానాన్ని వెతికి వెలికి తీయటానికి దోహదపడిన వ్యక్తులు లేదా సంస్థలకు కూడా గుర్తింపు ఉంటుంది. అదేవిధంగా సాంకేతిక జ్ఞానం కలవారు, పునాది స్థాయిలో ఇన్నోవేషన్లను వెలికి తీయటానికి కృషి చేసిన ఎలక్ట్రానిక్/ ప్రింట్ మీడియా జర్నలిస్టులకి కూడా గుర్తింపు ఉంటుంది. ఈ దరఖాస్తులను **31 మార్చి, 2023** లోగా మాకు చేరేలా పంపండి.

SRISTI HONEY BEE NETWORK GIAN

**మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :**

**National Innovation Foundation,**
**C/o Gram Bharati, Amrapur, Gandhi Nagar-Mahudi Road, Gandhi Nagar, Gujarat-382 721.**
**Phone: (02764) 261131/32/ 38/ 39, Fax: (079) 26731903, Email: campaign@nifindia.org, Website: www.nif.org.in**

**సూచన :** వృత్తిపరమైన అనుభవం కలవారు లేదా వృత్తి కళాశాలలో చదువుకొనే విద్యార్థులు ఎన్.ఐ.ఎఫ్. నుండి ఏవిధమైన ఆర్థిక సహాయానికి కాని, పురస్కారాలకు కానీ అర్హులు కారని గమనించవలెను. అయినప్పటికీ అటువంటి వారు గ్రామస్థాయి ఇన్నోవేషన్లకి మెరుగు దిద్దినట్లయితే ఎన్.ఐ.ఎఫ్. వారిని గుర్తిస్తుంది. అర్హత వివరాలు, ఇతర మార్గదర్శకాలకై http://www.nif.org.in/announcement సంప్రదించండి. లేదా **'పల్లెసృజన'** కార్యాలయాన్ని (**ఫోన్ : 040–27111959**) సంప్రదించండి.

తెలుగు అనువాదకుడు : అర్విణి రాజేంద్ర బాబు, సంపాదకుడు : కుప్పా వేంకట కృష్ణమూర్తి. I SERVE, హైదరాబాద్ వారి సౌజన్యంతో....



# వృక్షాయుర్వేదము

(అనేక అనుబంధవ్యాస సహితము)

## సురపాలుని సంస్కృత గ్రంథానికి తెలుగు అనువాదము

కాల, ప్రాంతాలకు అతీతంగా శాస్త్ర విజ్ఞాన జిజ్ఞాస మానవాళిని అంటిపెట్టుకునే వుంది. ప్రాచీన భారత దేశంలో విభిన్న రంగాలలో విశేష కృషి చేసిన మహనీయులు విజ్ఞానాన్ని బహు ముఖాలుగా విస్తరించే ప్రయత్నం చేసిన ఆలోచనాపరులు కోకొల్లలు. ఆర్యభట్టు, వరాహమిహిరుడు, చరకుడు, సుశ్రుతుడు, భాస్కరుడు మొదలైన వారు ఖగోళము, గణితము, వైద్యము లాంటి శాస్త్రాలలో తమ పరిశోధనల ద్వారా కొన్ని మైలురాళ్ళను సృష్టించారు. ఆ కోవలోకి చెందిన వారే 'సురపాలుడు'.

వృక్ష శాస్త్రంలో నిగూఢమైన విషయాలను ఎన్నింటినో పరిశోధించి, అపురూపమైన వృక్ష వైద్య రహస్యాలను గ్రంథస్తం చేసినవాడు సురపాలుడు. మొక్కల లక్షణాలు కూడా మానవుల శరీరాన్ని పోలి వుంటుందన్న శాస్త్ర పరిజ్ఞానాన్ని ఆవిష్కరించినవాడు సురపాలుడు. వృక్ష శాస్త్రంలో విశేషమైన కృషి చేసిన ఈ మహనీయుడి గురించిన సమాచారం ఇటీవలి వరకు మన దృష్టికి రానేలేదు. ఆయన రచించిన "వృక్షాయుర్వేదం" అన్న గ్రంథం ఇంగ్లాండులోని ఒక గ్రంథాలయంలో ఇటీవలే బయట పడింది. ఆ పుస్తక ఆంగ్లానువాదం 'ఏసియన్ అగ్రో హిస్టరీ ఫౌండేషన్ (ఎ.ఎ.హెచ్.ఎఫ్.), హైదరాబాద్ వారు 1996లో ప్రచుంచారు. దాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వృక్ష శాస్త్రం పట్ల ఆసక్తిగల ప్రతి ఒక్కరికీ – ముఖ్యంగా పరిశోధకులకు, విద్యార్థులకు, రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలన్న ఉద్దేశ్యంతో 'ఐ–సర్వ్', హైదరాబాద్ వారు 2015 లో తెలుగు అనువాద ప్రక్రియకు ఉపక్రమించడం జరిగింది.

ఈ గ్రంథాన్ని 'పల్లెసృజన' పాఠకులకు అందించాలన్న సంకల్పంతో ఈ సంచికనుండి ధారావాహికంగా ప్రచురిస్తున్నాం. ఈ గ్రంథంలోని మహత్తరమైన జ్ఞానాన్ని పాఠకులు అవగాహన చేసుకుని, ఆచరిస్తారని ఆశిస్తున్నాం. -ఎడిటర్.

**(గత సంచిక తరువాయి)**

18. ఎనిమిది "ఉదుంబర" (మేడి) చెట్లను నాటినవాడు లేదా నాటుటకు ఇతరులను ప్రోత్సహించినవాడు, చంద్రమండలంలో ఆనందాన్ని పొందుతాడు.

19. "మధూక" (ఇప్ప) మొక్కను నాటినవాడు పార్వతీదేవిని ప్రసన్నురాలిని చేసుకుంటాడు. అన్ని రోగాల నుండి విముక్తి పొందుతాడు. దేవతలనందరిని పూజించిన ఫలం లభిస్తుంది.

20. "క్షీరిణి", "దాడిమి" (దానిమ్మ), "రంభ" (అరటి), "ప్రియాల" (ద్రాక్ష), "పనస" మొక్కలను నాటినవాడు ఏడు జన్మల వరకు బాధల నుండి విముక్తి అవుతాడు.

21. యాదృచ్ఛికంగానో, ప్రయత్నపూర్వకంగానో, ఒక "జంబు" (నేరేడు) మొక్కను నాటినవాడు ఇంట్లో కూర్చున్నా మహా మునిలాగా గౌరవింపబడతాడు.

22. పళ్ళు, పూలు కాసే అన్ని రకాల మొక్కలను నాటినవాడు ఆభరణాలతో అలంకరించబడిన వెయ్యి ఆవులను బహుమానంగా పొందుతాడు.

23. ఒక "అశ్వత్థ" (రావి), ఒక "పిచుమందం" (వేప), ఒక "న్యగ్రోథ" (మర్రి), పది చింత చెట్లను, మూడు మొక్కల సమ్మేళనమైన "కపిత్థ" (వెలగ), "బిల్వ" (మారేడు), "అమలక" (ఉసిరి), మరియు అయిదు మామిడి చెట్లు నాటినవాడు ఎప్పటికీ నరకానికి పోడు.

**నివాస స్థలం దగ్గర నాటిన చెట్ల మంచి చెడ్డలు :**

24. ఇంటికి తూర్పు భాగాన "మర్రిచెట్టు"ను నాటితే కోరికలు నెరవేరుతాయి. దక్షిణాన "మేడి", పశ్చిమాన "రావి" శుభప్రదం.

25. ఉత్తరాన "జువ్వి" మంచిది. ఈ దిక్కులను పాటించకుండా ఉండరాదు.

26. "రావి"ని తూర్పు దిక్కున, "జువ్వి"ని దక్షిణాన, "మర్రి" మొక్కను పశ్చిమం వైపు, "మేడి"ని ఇంటికి ఉత్తరాన ఎప్పుడూ నాటకూడదు.

27. సురులు, అసురులు, గంధర్వులు, భూతాలు, పాములు, రాక్షసులు, పశువులు, పక్షులు, మానవులు అందరూ చెట్టు నీడనే ఎల్లప్పుడూ ఆశ్రయిస్తారు.

28. ఏ రకమైన చెట్టునీడ కూడా ఇంటిపై పడకూడదు. గృహము యొక్క ప్రవేశ ద్వారము వద్ద బంగారాన్ని ప్రసాదించే చెట్టు అయినా సరే నాటకూడదు.

29. ఏ గృహము వద్దనయితే రేగి, అరటి, దానిమ్మ, "బిజాపూరకము" (మాదీ ఫలము) పెరుగుతాయో, ఆ గృహము అభివృద్ధి నొందజాలదు.

30. ఎల్లప్పుడూ సంతోషంగా జీవించాలనుకునే వారు తమ ఇంటి పరిసరాలలో ఆముదపు చెట్టు, "కాంచనారము", "శ్లేషాత్మకము" (శేలువు) "ఏరుమద్ది", "కానుగ" చెట్లను ఎట్టి పరిస్థితులలో పెంచకూడదు.

31. ముళ్ళ చెట్ల సమీపంలో వుంటే శతృభయం కాచుకుని వుంటుంది. "క్షిరణి" మొక్కలు (పాలు గారే చెట్లు) సమీపంలో నాటుకుంటే ధననష్టం సంభవిస్తుంది. ఈ చెట్టు ఫలాలనిచ్చినప్పటికీ, వాటికి దూరంగా ఉండటం మంచిది. ఎందుచేతనంటే వాటివల్ల సంతాన నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది కాబట్టి. గృహ నిర్మాణంలో ఆ కలపను వాడడం కూడా అంత మంచిది కాదు.

32. నల్ల గోరింట మరియు పసుపు మొక్కలను నాటే వ్యక్తికి సంతాన నష్టము సంభవించే దుర్దశ పట్టవచ్చు. అభివృద్ధికి ఎప్పుడూ అది ఆటంకమే. అది సహజ రీతిలో మొలకెత్తినప్పటికీ, దానిని వెంటనే పెరికి పారెయ్యవలెనని పెద్దలు చెప్పారు.

33. ఇంటికి దక్షిణ, నైరుతి, ఈశాన్య దిక్కులలో తోటలను పెంచకూడదు. దీనివల్ల కలహాలు, విచారము, విభేధాలు కలిగే సూచన ఉంది.

34. కాబట్టి ఇంటికి పశ్చిమము, ఉత్తరము, తూర్పు దిక్కులలో తోటలు శుభప్రదం. రాజుకు ఇది మంచి చేస్తుంది. సంతాన ప్రాప్తి కలుగుతుంది.

**నేల :**

35. భూములలో మూడు రకాలుంటాయి. 1) ఎండిపోయి శుష్కించిన నేలలు, 2) చిత్తడి నేలలు, 3) ఒకమాదిరిగా ఉండే సాధారణ నేలలు. వీటిని రంగు, రుచులను బట్టి ఆరు రకాలుగా పునర్వర్గీకరణ చెయ్యవచ్చు.

36. నలుపు, తెలుపు, పాలిపోయిన, ఎఱ్ఱ ముదురు, పసుపు – ఇవి రంగులు. తియ్యగా, పుల్లగా, ఉప్పగా, ఘాటుగా, చేదుగా, ఒగరుగా – ఇవి రుచులు. వీటిని బట్టి ఆరు రకాలుగా నేలలు ఉప విభాగాలుగా వర్గీకరించవచ్చు.



37. విష సంబంధమైన తత్వం గల నేలలు, రాళ్ళు, చీమల పుట్టలు, రంధ్రాలు, గులకరాళ్ళు ఎక్కువగా వున్న నేలలు, మరియు నీటి వసతి లేని నేలలు మొక్కలను పెంచడానికి పనికి రావు.

38. నీలమణిలాగా శ్యామ వర్ణంలో, చిలుక ఈకలాగా మృదువుగా మెత్తగా, శంఖంలాగా – చంద్రునిలాగా – మల్లె పువ్వులాగా – కమలం పువ్వులాగా, తెల్లగా, సానబట్టిన బంగారంలాగా పచ్చగా సంపంగిలాగా నవ యౌవనంగా ఉండే భూమి మొక్కలు నాటడానికి అనువైనది.

39. మిట్ట పల్లాలు లేకుండా సమంగా వుండే భూమి, నీటి వసతిగల భూమి, ఆకుపచ్చటి వృక్షాలు పరచుకొని ఉన్న భూమి, అన్ని రకాలయిన చెట్లను పెంచటానికి అనువైనది.

40. ఎండిపోయి శుష్కించిన నేలలు మరియు చిత్తడి నేలలు మంచివి కావు. సాధారణ నేలలు మంచివి. వాటిలో అన్ని రకాలైన మొక్కలు తప్పనిసరిగా పెరుగుతాయి.

41. పనస, గజనిమ్మ, తాడి, వెదురు, నిమ్మ, నేరేడు, తిలకం మర్రి, కడిమి, అమ్రత, ఖర్జూరం, అరటి, తినిశము, ద్రాక్ష, మొగలి, కొబ్బరి మున్నగునవి చిత్తడి నేలలో బాగంగా పండుతాయి.


42. మునగ, మారేడు, సప్తవర్ణము, సేఫాలిక (నల్లవావిలి), అశోకము, జమ్మి, వెదురు, గంగరేగు, కేసరము (నాగ కేసరము లేక పొన్న), వేప, టేకు శుష్కించి పోయిన నేలల్లో బాగా పండుతాయి.

**(తరువాయి భాగం వచ్చే సంచికలో)**

పిల్లలు తమ తెలివి తేటలతో బహుమతి గెలుచుకునే అవకాశం!

సృజనశీలురైన పిల్లలకి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ గారి పేరున

# "ఇగ్నైటెడ్ మైండ్" పోటీలు



...... పిల్లలని మన ఉపదేశాలు వినే మర బొమ్మలుగా కాక స్వంత ఆలోచనలున్న వారిగా తీర్చి దిద్దండి.

**మీకు 19 సంవత్సరాలకన్న తక్కువ వయస్సు ఉండి దైనందిక సమస్యలకు పరిష్కారాలు చూపే సాంకేతిక ఆలోచనలు ఉంటే వాటిని ignitedmind@honeybee.org ద్వారా వెంటనే మాకు పంపండి.**

మీ ఆలోచన పని చేస్తున్నది లేనిది నిరూపించే ఋజువు/ నమోనా మీవద్ద లేకపోయినా ఫరవాలేదు. ఉంటే బహుమతి గెలుచుకొనే అవకాశాలు మెరుగు పడతాయి. పిల్లల తల్లిదండ్రులకి, అధ్యాపకులకు ఒక విన్నపం. దయచేసి మీ ఆలోచనలు పిల్లల పేరున పంపకండి. మీకై ప్రత్యేకంగా వేరే పోటీలున్నాయి. వాటి వివరాలు HBNCRIIA@honeybee.org వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

పిల్లలు తమ స్వంత ఆలోచనలని ఎవరి సహాయం లేకుండా వారే పంపేవిధంగా ప్రోత్సహించండి.

www.csir.res.in www.sristi.org www.gian.org

## వినూత్న పరిష్కారాల ప్రజ్ఞాశాలి రైతు 'నరాల రాజశేఖర రెడ్డి'

# రెక్కల పురుగులను అంతం చేసే "అద్భుత ట్రాపర్"



సాధారణంగా రైతులు తమ పొలాల్లో కనిపించే సమస్యలకు ఏవైనా పరిష్కారాలు వున్నాయేమో ఆలోచించి, విచారించి వాటిని కొనుగోలు చేసి వినియోగించుకుంటూ వుంటారు. ప్రస్తుతం రైతులను వెంటాడి, వేటాడుతున్న సమస్యల్లో ప్రధానమైనది పంటలను ఆశించే క్రిమి కీటకాలు. వీటి నివారణకు వేలాది రూపాయలు వెచ్చించి పురుగు మందులు తెచ్చుకుని పిచికారి చేసినా అవి పరిపూర్ణంగా సమస్యను పరిష్కరించలేక పోతున్న మాట వాస్తవం. ఇటీవల కొందరు శాస్త్రవేత్తలు, మరికొందరు ఇన్నోవేటర్లు అసలు పురుగుల పునరుత్పత్తిని ఆపితే కొంత వరకు పరిష్కారం లభించినట్లే కదా అని ఆలోచించి, రెక్కల పురుగులను ఆకర్షించేందుకు 'ట్రాపర్'లను రూపొందించారు.

పొలంలో పురుగులను ఆకర్షించేందుకు రంగు రంగుల అట్టముక్కలకు జిగటగా వుండే పదార్థాన్ని అంటించి పొలంలో అక్కడక్కడా పాతి పెట్టడం వల్ల పురుగుల పునరుత్పత్తికి గుడ్లు పెట్టే రెక్కల పురుగులు అతుక్కుపోయి చనిపోయేలా ఏర్పాటు చేసింది ఒక రకం 'ట్రాపర్'. రాత్రి పూట ఒక దీపం ఏర్పాటు చేసి, ఆ దీపం సమీపంలో పురుగు మందు నింపి ఒక డబ్బా లాంటి దాన్ని ఏర్పాటు చేస్తే, అందులో దీపం ఆకర్షణకు గురైన పురుగులు ఆ డబ్బాలో పడి చనిపోవటం వల్ల కొంత సమస్య పరిష్కారం లభించింది. మరి కొందరు పొలంలో అక్కడక్కడా ఒక వల సంచులను ఏర్పాటు చేసి ఆ వలలో రెక్కల పురుగులు ఆకర్షింప బడేలా చేసి, అందులో పని చనిపోయేలా చేయటం మరో పరిష్కారం. ఇంతవరకు ఇలాంటి పరిష్కారాలే వున్నాయి కానీ, రెక్కల పురుగులను ఆకర్షించటంతో పాటు అవి ఆకర్షణకు గురైన వెంటనే అక్కడికక్కడే చనిపోయేలా ఒక వినూత్న ఆలోచన చేశాడు ఒక యువ రైతు. అది కూడా సాధారణంగా ప్రతి ఇంట్లో వినియోగించే ఒక వస్తువుతో అద్భుత పరిష్కారం చేయటం ఇక్కడ గమనించదగ్గ విషయం.

కృష్ణా జిల్లా, వత్సవాయి మండలం లోని కంభంపాడు గ్రామానికి చెందిన నరాల వెంకట నారాయణ రెడ్డి, సావిత్రమ్మల పుత్రుడు నరాల రాజశేఖర రెడ్డిది ఓ మధ్య తరగతి కుటుంబం. 2002లో పదవ తరగతి పూర్తి చేశాడు. ఆ పై చదువులు చదివించే స్థోమత లేక, ఒకవేళ ఏదో తిప్పల పడి చదివించినా ఉద్యోగాలు వచ్చే అవకాశాలు వుండవని అక్కడితోనే అతని చదువు ఆపించాడు తండ్రి వెంకట నారాయణ రెడ్డి. ఆ తర్వాత 2003 నుండి 2012 వరకు హైదరాబాద్ చేరుకుని అక్కడక్కడా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఇంటికి డబ్బు పంపుతూ తండ్రికి చేదోడు వాదోడుగా వుండేవాడు. ఎక్కడ పని చేసినా తాను చేస్తున్న పని పరిపూర్ణంగా వుంటుందని యజమానులు ఇతనికి మంచి గుర్తింపును ఇచ్చేవారు. 2010వ సంవత్సరంలో ఇతనికి వివాహం జరిగింది. ఆ తర్వాత కూడా తన భార్యతో సహా హైదరాబాద్ లోనే ఉద్యోగం చేస్తూ వుండేవాడు. 2013 జనవరిలో రాజశేఖర రెడ్డి తండ్రి మరణంతో స్వగ్రామం చేరుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వీరికి మూడు ఎకరాల స్వంత భూమి వుంది. ఇతనికి ఒక అక్కయ్య కూడా వుంది. ఆమెకు కూడా భర్త మరణించడంతో పిల్లలతో సహా వీరివద్దనే వున్నారు. రాజశేఖర రెడ్డికి 'నేహశ్రీ' అనే ఒక అమ్మాయి, 'ఓంకార్' అనే అబ్బాయి వున్నారు. భార్య 'శ్రీచందన' కూడా ఇతను చేసే పనికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ వుంటారు. ఇంటివద్ద వీరిని వదిలి ఉద్యోగం చేసుకోవటం కంటే ఇక్కడే వుండి వ్యవసాయం చేసుకోవడం మేలు అని తన



పొలానికి తోడుగా మరో ఐదెకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ వున్నాడు. తనకు ఎదురయ్యే సమస్యలను ఏవిధంగా పరిష్కరించుకోవాలి అని ఆలోచించి సేద్యంలో కొత్తరకం మెలకువలతో కూడిన వ్యవసాయం చేసేవాడు. కేవలం వ్యవసాయ ఫలం జీవనానికి సరిపోదని ఊర్లోనే స్వంతంగా ఒక మొబైల్ షాపు కూడా ఏర్పాటు చేసుకుని నడుపుకుంటూ వుంటాడు.

**రెక్కల పురుగుల ట్రాపర్ :**

అలా జీవనం కొనసాగుతూ వుండగా, పొలంలో పురుగుల ట్రాప్ తయారు చేయటంలో ప్రస్తుతం మార్కెట్‌లో లభించే 'ట్రాపర్'లు అతనికి సరియైనవిగా అనిపించలేదు. దీనికి పరిష్కారం ఎలాగా అని తనకున్న ఎలక్ట్రానిక్ పరిజ్ఞానంతో ఆలోచించి, గతంలో ఎవ్వరూ చెయ్యని విధంగా సరికొత్తగా ఆలోచించాడు రాజశేఖర రెడ్డి.

శాస్త్రవేత్తలు, కొందరు ఇన్నోవేటర్లు రాత్రిపూట పొలంలో సోలార్ లైటును ఒకదాన్ని ఏర్పాటు చేసి, ఆ లైటు ప్రక్కనే ఒక రసాయన ద్రావకం కలిపిన సంచిని లేదా జిగురు పూసిన కాగితాన్ని ఏర్పాటు చేసి ఆ లైటుకు ఆకర్షించ బడ్డ పురుగులు వాటిపై పడేలా ఏర్పాటు చేశారు. కానీ రాజశేఖర్ రెడ్డి కొత్తకోణంలో ఆలోచించాడు. సాధారణంగా దోమలను చంపేందుకు చాలామంది ఇంట్లో ఒక బ్యాట్‌ను వుంచుకుని దానితో దోమలను చంపుకుంటూ ఉపశమనం పొందుతారు. దోమలను చంపే బ్యాట్ పొలంలో పురుగులను కూడా చంపుతుంది కదా! అని ఆలోచించి కొత్తరకం 'పెస్ట్ కంట్రోల్ ట్రాప్' తయారు చేశాడు.

సోలార్ సహాయంతో ఎక్కువ వెలుతురు వచ్చేలా ఒక బల్బు, దాని చుట్టూ దోమల బ్యాట్‌లో వుండే ఎలక్ట్రిక్ వలను ఆ బల్బు చుట్టూ ఏర్పాటు చేసి, దానికి కూడా విద్యుత్ సరఫరా అయ్యేలా చేశాడు. మిత్ర పురుగులు నాశనం కాకుండా శత్రు పురుగులు విహరించే సమయంలోనే ఈ ట్రాపర్ పని చేసేలా ఏర్పాటు చేయటంతో ఆ లైటును ఆకర్షించి వచ్చిన పురుగులన్నీ ఈ దోమల వలను తాకి వెంటనే చనిపోతాయి. ఈ ప్రయోగం రైతులకు ఎంతో ఉపయోగకారిగా ఉంటుంది. దీన్ని ఉపయోగించటం వల్ల తెల్లదోమ, పచ్చదోమ, గుడ్లు పెట్టే రెక్కల పురుగులు లాంటి అన్ని రకాల పంటకు కీడు చేసే పురుగులను నివారించవచ్చు. మిత్ర పురుగులు విహరించే సమయానికి ఈ లైటు ఆరిపోవటం వల్ల అవి రక్షించబడి రైతుకు మేలు జరుగుతుంది. ఈ పద్ధతి ఉపయోగించటం వల్ల అనవసరంగా రసాయన క్రిమి సంహారకాలు చేసే నష్టాన్ని తగ్గించటమే కాకుండా, వాతావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చు.

రాజశేఖర రెడ్డి చేసిన ఈ ప్రయోగం విజయవంతం కావటంతో ఆ ప్రాంతంలోని రైతులంతా తమ ప్రత్తి, మిరప పొలాల్లో ఈ ట్రాపర్‌లను ఏర్పాటు చేసుకుని ఎంతో లాభం పొందుతున్నారు.

ఇంట్లో సాధారణంగా ఉపయోగించే దోమలను చంపే బ్యాట్‌తో చేసిన ఈ వినూత్న ప్రయోగం రాజశేఖర రెడ్డి లోని సృజనాత్మక ఆలోచనా సరళిని తెలియజేస్తుంది. ఇతని ఆలోచన కేవలం 'ట్రాపర్' తయారు చేయటంతోనే ఆగలేదు. తాను మార్కెట్‌లో కొన్న పవర్ వీడర్‌ను అనువుగా మార్చుకుని ఒక్క పనికోసం ఉత్పత్తిదారులు తయారు చేసిన వీడర్‌కు స్థూలంగా ఎటువంటి మార్పులు చేయకుండా, కేవలం దానికి అదనపు పరికరాలను అనుసంధానించుకోవటం ద్వారా ఎన్నో రకాలుగా దానితో పని చేయించుకుంటున్న వైనం ప్రతి రైతూ తెలుసుకోవలసిందే.

**'పవర్ వీడర్'తోనే అన్ని పనులు :**

సాధారణంగా కంపెనీ వారు పవర్ వీడర్‌ను రొటోవేటర్‌తో ఇస్తారు. దాదాపు అందరు రైతులు దానితో రొటోవేటర్ పని మాత్రమే చేసుకుంటూ వుంటారు. కానీ రాజశేఖర రెడ్డి దానికి పొలంలో అవసరమైనపుడు తనకు కావాల్సిన పరికరాలు గొర్రు, గుంటక, నాగలి, విత్తనం వేసేందుకు జడిగం, పురుగు మందు చల్లేందుకు స్ప్రేయర్,



ఇంటినుండి పొలానికి ఏవైనా సామాగ్రి తీసుకు వెళ్ళేందుకు, పొలం నుండి ఇంటికి చేరవేసేందుకు, కూలీలను తరలించే పనికోసం అవసరమైన ట్రాలీ, అవసరమైనప్పుడు బోదెలు చేసుకోవటానికి, పంట పూర్తయ్యాక ఆ బోదెలను చదును చేసేందుకు అవసరమైన చదును చేసే పరికరం, పంటలు నాటుకునేందుకు సాళ్ళు చేసుకునే పరికరం, ఆయిల్ ఇంజన్‌కు ప్రత్యామ్నాయంగా నీరు తోడేందుకు.... ఇలా తనకు ఏ పరికరం అవసరమో ఆ పరికరాన్ని తన స్వంత ఆలోచనతో తానే తయారు చేయించుకుని ప్రస్తుతం ఆ పవర్ వీడర్‌ను బహుముఖ యంత్రంగా మార్చుకున్నాడు. ఒక్కోసారి అవసరమైతే ఒకేసారి రెండు మూడు రకాల పనులు కూడా చేసుకునే విధంగా కూడా ఆ యంత్రాన్ని రూపొందించు కున్నాడు రాజశేఖర రెడ్డి.

**నీరు తోడటం :**

రైతుకు పొలం రెండు మూడు చోట్ల వున్నట్లయితే ప్రతి చోటా నీరు తోడేందుకు ఒక ఆయిల్ ఇంజన్ ఏర్పాటు చేసుకోలేడు. ఉన్న ఒక్క ఆయిల్ ఇంజన్ విపరీతమైన బరువు కలిగి వుంటుంది కాబట్టి ప్రతి పొలం వద్దకు తీసుకు వెళ్ళి నీరు తోడుకోవాలంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని. పైగా దీన్ని స్టార్ట్ చెయ్యాలంటే మహిళలకు సాధ్యమయ్యే పని కాదు. కానీ ఇతను తన వీడర్‌కే నీరు తోడే సౌకర్యం ఏర్పాటు చేసుకోవటం వల్ల దీన్ని ఎక్కడికైనా సునాయాసంగా తీసుకు వెళ్ళవచ్చు. మహిళలు కూడా ఇది పెట్రోలు ఇంజన్ కాబట్టి కేవలం తాడు గుంజటం ద్వారా సులభంగా స్టార్ట్ చెయ్యవచ్చు. ఒకేరోజు రెండు మూడు చోట్లకు తీసుకు వెళ్ళి కూడా నీరు తోడుకునే పనిని శ్రమ లేకుండా చేయవచ్చు, పైగా దీనికి నిర్వహణా ఖర్చులు కూడా పెద్దగా ఏమీ వుండవు అంటాడు.

వర్షాలు పడిన తర్వాత పొలంలో రైతు పెద్ద ట్రాక్టర్లతో పని చేస్తే భూమి గట్టిబారి పంట వేరు వ్యవస్థ వృద్ధి చెందదు, అందువల్ల దిగుబడి తగ్గే అవకాశముందని, కాబట్టి ఏ రైతుకైనా ఇలాంటి చిన్న పవర్ వీడర్లే సరైన పరిష్కారం, భూమికి కూడా చాలా మంచి జరుగుతుంది. భూమి బాగా గుల్లబారినట్లు వుంటే పంట కూడా బాగా ఎదుగుదల వుండి మంచి దిగుబడి వస్తుంది అంటాడితను.

**కూలీల తరలింపు :**

పూర్వపు రోజుల్లో రైతు పనికోసం కూలీలు ఎంత దూరం పొలానికైనా నడుచుకుంటూ వెళ్ళి పొలంపని చేసి వస్తుండేవారు. కానీ ప్రస్తుత కాలంలో సమీపంలోని పొలానికి కూడా కూలీలు నడుచుకుంటూ వెళ్ళటం లేదు. వారి రవాణా కోసం ఆటో, ట్రాక్టరు లేదా బైకు లాంటివి ఏర్పాటు చేస్తేనే పని



చేయటానికి వస్తున్నారు! వ్యవసాయం లాభసాటిగా లేకపోవటానికి గల కారణాల్లో ఇదే ముఖ్యమైంది. దీనివల్ల రైతుకు ఖర్చులు బాగా పెరిగిపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారం కోసం ఆలోచించి ఈ వీడర్‌కే 6 అడుగుల పొడవు, 4 అడుగుల వెడల్పు, ఒకటిన్నర అడుగు ఎత్తు ఉండేలా ఒక ట్రాలీని తయారు చేసుకున్నాడు. ఇందులో పదిమంది కూలీలను సులభంగా పొలానికి తీసుకు వెళ్ళడమే కాక దాంతో పొలానికి సామాగ్రి, 20 వరకు ఎరువుల సంచులు చేరవేయటం, పొలం నుండి 10కి పైగా పత్తి మూటలు లాంటి పంట దిగుబడులను ఇంటికి చేర్చుకోవటం కూడా ఎంతో సులభమైంది. పంటకు చీడపీడల నివారణకు మందు పిచికారి చేయాలన్నా, ఈ ట్రాలీలో రెండు మూడు నీటి డ్రమ్ములను తీసుకు వెళ్ళి మందు పిచికారి చేసుకోవచ్చు. పొలంలో ఒక పని అయిపోయిన తర్వాత మరో పని చేయటం కోసం అవసరమైన పరికరాలను కూడా ఈ ట్రాలీలోనే తీసుకుని వెళ్ళవచ్చు. ఖాళీ వీడర్‌ను పొలానికి తీసుకు వెళ్ళాలంటే నడుచుకుంటూ వెళ్ళాల్సి వుంటుంది. అదే ఈ ట్రాలీ తగిలించుకున్నట్లయితే దానిపైన కూర్చొని పొలానికి శ్రమ లేకుండా వెళ్ళవచ్చు. దీనితో దాదాపు ఎడ్లబండిని స్వయంగా తయారు చేసుకున్నట్లయింది. ఇప్పుడితను తన పవర్ వీడర్‌తో పంట విత్తటం వద్దనుండి, అంతర సేద్యాలు, నూర్పిడి తర్వాత పంట దిగుబడులను ఇంటికి చేర్చుకునే వరకు అన్ని పనులను దీనితోనే చేసుకుంటున్నాడు.

**పురుగు మందు పిచికారి :**

పొలానికి పురుగు మందు పిచికారి చేయాలన్నా ప్రస్తుతం చాలా సమస్యగా మారింది. ఈ పనికోసం ఇద్దరు లేదా ముగ్గురు మనుషులు తప్పనిసరిగా అవసరమౌతారు. సరైన సమయంలో మందు పిచికారి చెయ్యాలనుకున్నపుడు కూలీలు లభించకుంటే పంట పాడైపోతుంది. అందుకే ఇంటినుండి వెళ్ళేటపుడే ట్రాలీలో నీటి డ్రమ్ములను వేసుకుని, వీడర్‌కు స్ప్రేయర్ పరికరాన్ని బిగించుకుని, దారిలో ఎక్కడైనా

ఈ వీడర్‌తోనే నీటిని తోడుకుని డ్రమ్ములలో నింపుకోవటం పొలం వెళ్ళిన తర్వాత ఆ డ్రమ్ములలో పురుగు మందు కలిపి ఒక్కడే తక్కువ సమయంలో పురుగు మందు పిచికారి చేసి వస్తూ వుంటాడు. ఇటీవలే రాజశేఖర రెడ్డి సేంద్రియ వ్యవసాయం చేయటం మొదలు పెట్టాడు. రసాయన మందులు పిచికారి చేయటానికి మనుషులు లభిస్తున్నారు కానీ, సేంద్రియ మందులు పిచికారి చేయటానికి రావటం లేదు. కారణమేమంటే సేంద్రియ ద్రావణాలు కొంత మురిగిన, కుళ్ళిన కంపు, పుల్లటి వాసన లాంటివి కావటంతో అది భరించలేక సేంద్రియ ద్రావణం పిచికారీకి మనుషులు రావటం లేదు. పైగా సేంద్రియ పద్ధతిలో డ్రమ్ములు డ్రమ్ములుగా జీవామృతం, డీ కంపోజర్, దశపత్ర కాయం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నేయాస్త్రతం, పుల్లటి మజ్జిగ, ఇంగువ ద్రావణం లాంటి ద్రావణాలను పిచికారి చేయాల్సి వుంటుంది. వీటిని థైవాన్ స్ప్రేయర్లతో పిచికారి చేయాలంటే చాలా సమయం పడుతుంది. ఈ మందులు చెట్టు బాగా తడిసేలా పిచికారి చేయటం వల్ల చెట్టుకు మేలు జరుగుతుంది. చెట్టుమీద నుండి భూమిపైకి కారినా కూడా భూమికి మేలు జరుగుతుంది. భూమి త్వరగా గుల్లబారుతుంది.

సేంద్రియ ద్రావణాలు పిచికారి చేసేటపుడు అందులో కలిపిన వివిధ పోషకాలు నీటి అడుగుకు చేరుకుని తేరుకున్న నీరు పిచికారి చేయటం వల్ల పంటకు ఉపయోగం ఉండదు అని భావించి, ఆ డ్రమ్ములోనే ఈ ద్రావణాలను అప్పుడప్పుడూ చిలుకుతూ వుండే విధంగా ఒక కవ్వాన్ని కూడా స్వయంగా తయారు చేసుకున్నాడు. ఈ విధానం ద్వారా వ్యవసాయం చేయటం వల్ల దిగుబడి కూడా బాగా పెరిగింది, ఖర్చు తగ్గింది, ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలను సమాజానికి అందిస్తున్నాను అన్న సంతోషంతో పాటు అధిక ధర కూడా లభిస్తోంది అంటాడు రాజశేఖర రెడ్డి.

**అంతర సేద్యాలు :**

అంతర సేద్యాలు చేయాలనుకున్నపుడు సరైన సమయంలో ఎద్దులు కిరాయికి లభించవు, ఒకవేళ లభించినా





కిరాయిదారుడు చేసే పని పరిపూర్ణంగా వుండదు. అందుకే నా వీడర్‌కే గొర్రు, గుంటక తయారు చేసుకోవటంతో నేనే స్వయంగా తృప్తిగా అంతర సేద్యాలు చేసుకుంటున్నాను అంటాడు. స్వయంగా ఎద్దులు పెంచుకుందామంటే వాటి ఖరీదు ఎక్కువ, పైగా వాటికి మేత, పోషణ, వాటితో పనిచేయించేందుకు మనిషి ఇవన్నీ అదనపు ఖర్చులు అవుతాయి కాబట్టి నాకు ఈ పవర్ వీడరే సరైన సాధనం, దీనివల్ల తన పొలంలో కలుపు నివారణ సమర్ధవంతంగా చేసుకుంటున్నాను, దీనివల్ల కూలీల ఖర్చు కూడా చాలా తగ్గుతుంది అంటాడు ఈ అభ్యుదయ రైతు.

**ట్రాక్టర్ ఎందుకు? :**

నేడున్న పరిస్థితుల్లో సామాన్య రైతు పెద్ద ట్రాక్టర్లు కొనలేరు, ఎద్దులు కొని వాటిని పోషించలేరు. ఎద్దులు చేసే పని ట్రాక్టరు చెయ్యదు, ట్రాక్టరు చేసేపని ఎద్దులు చెయ్యవు. కానీ ఇలాంటి వీడర్ తీసుకోవటం వల్ల అన్ని పనులు సునాయాసంగా చేసుకోవచ్చు. అందుకే సామాన్య రైతులు ఒక పవర్ వీడర్‌ను తీసుకుని ఇతనిలా అన్ని రకాల పనులు చేసుకుంటే తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా వ్యవసాయ పనులు స్వయంగా చేసుకోవచ్చు. ఎవ్వరైనా సరే ఇతనికి ఫోన్ చేస్తే చాలు వారికి అవసరమైన సలహాలు ఇవ్వటానికి తాను ఎప్పుడూ ముందుంటానని అంటున్నాడు. రైతులు రాజశేఖర రెడ్డిని ఆదర్శంగా తీసుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు జరుపుకుంటారని 'పల్లెసృజన' ఆశిస్తోంది.

రాజశేఖర రెడ్డి తన అవసరార్థం, తన ఆలోచనలతో తనకు అనుగుణంగా వీడర్‌కు అనుసంధాన పరికరాలు చేసుకున్నాడు. ఆయన చెప్పిన దాని ప్రకారం కావలసిన వారందరికీ తాను చేసి ఇవ్వలేదు. సలహాలు మాత్రం ఇవ్వగలడు.

'పల్లెసృజన' రైతాంగానికి అత్యంత లాభకరమైన ఈ పరిష్కారాలకు విస్తృత ప్రచారం కల్పించి, వీటిని పరిశ్రమతో సంధానం చెయ్యటానికి ఇన్నోవేటర్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు రావటానికి తప్పక కృషి చేస్తుంది. ●

**ఇన్నోవేటర్ నరాల రాజశేఖర రెడ్డి ఫోన్ : 9182585534**



# ఆయుర్వేద జ్ఞాన మథనం

**అల్సర్ :**

అల్లం, బెల్లం, నల్ల నువ్వులు – ఈ మూడింటిని సమ భాగాలుగా తీసుకొని మెత్తగా నూరుకుని పొడిగా చేసి పెట్టుకోవాలి. రోజూ రెండుసార్లు అర చెంచా మోతాదులో 40 రోజులపాటు తీసుకున్నట్లయితే 'అల్సర్' వ్యాధి నుండి ఉపశమనం పొందవచ్చు.

**మంచి కంటిచూపు కొరకు :**

ఎండు ఖర్జూరంలోని గింజలను తీసుకుని వాటిని అరగదీసి గంధంలా తయారు చేసుకుని కంట్లో కాటుకలాగా 16 రోజుల పాటు పెట్టుకున్నట్లయితే కంటి చూపు వల్ల ఇబ్బందులు తొలగిపోతాయి.

**గసగసాలు :**

గసగసాలు ఎక్కువగా వాడరాదు. వీటిని పరిమితంగా వాడాలి. చలువ చేస్తాయి. అమీబియాసిస్ ఉన్నవారు గసగసాల పొడి తేనెతో కలిపి వాడితే మంచిది. వేయించిన పొడి గుండెకు మేలు. ధాతు పుష్టి కలుగుతుంది. శీఘ్రస్కలనాన్ని నివారిస్తుంది. రతి సంతృప్తి కలుగుతుంది. గసగసాలు వేడిచేసి మూటకట్టి వాసన చూస్తే మంచి నిద్ర వస్తుంది.

**అన్నం త్వరగా జీర్ణం కావడానికి :**

ధనియాలు – 100 గ్రా., జీలకర్ర – 100 గ్రా., వాము – 100 గ్రా., సోంపు – 100 గ్రా. ఇవన్నీ సమభాగాలుగా తీసుకుని మెత్తటి పొడిగా చేసుకుని, ఆ పొడిని అరచెంచా మోతాదులో భోజనం తర్వాత తీసుకుంటే తిన్న అన్నం త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది.

**జ్ఞాపక శక్తి పెరగటానికి, ఎముకలు, శరీరం పుష్టిగా ఉండటానికి :**

పటిక బెల్లం – 100 గ్రా., అంజీర్ – 100 గ్రా, అక్రూట్ – 100 గ్రా., ఎండు ఖర్జూరం – 100 గ్రా., ఎండు ద్రాక్ష – 100 గ్రా., గసగసాలు – 100 గ్రా. వీటన్నిటినీ సమ భాగాలుగా తీసుకుని మెత్తటి పొడిగా చేసుకుని, అందులో 3 చెంచాల తేనె కలుపుకుని ఒక గాజు సీసాలో ఉంచుకోవాలి. రోజుకు రెండుసార్లు చొప్పున ప్రతిరోజూ అరచెంచా మోతాదులో భోజనం తర్వాత తీసుకుంటే జ్ఞాపక శక్తి పెరుగుతుంది, ఎముకలు, శరీరం పుష్టిగా ఉండటానికి తోడ్పడుతుంది.

**ధనియాలు :**

ఆరోగ్యరీత్యా ధనియాలు మనకు మంచి మేలు చేస్తాయి. ధనియాలు తీపి, వగరు, కమ్మని రుచితో ఒక విధమైన సువాసన కలిగి వుంటాయి. తల తిరుగుడు, జీర్ణకోశ వ్యాధులలో, మూత్ర సంబంధిత వ్యాధులను నివారించే శక్తి కలవి. ధనియాలు చల్లితే కొత్తిమీర మొలుస్తుంది. ఇది కూడా ఔషధముగా ఉపయోగ పడుతుంది. ధనియాలు, జీలకర్ర సమభాగాలుగా తీసుకుని పొడి చేసి గ్లాసు నీళ్ళలో ఒక చెంచా పొడి వేసి మరిగించి త్రాగితే సర్వరోగ నివారిణిగా పని చేస్తుంది.

**వెల్లుల్లి :**

సహజ సిద్ధమైన యాంటీ సెప్టిక్ వెల్లుల్లి, కొద్దిగా వేడి చేసే గుణం దీనికుంది. కఫం, శ్లేష్మం, వాతం ఎక్కువగా వున్న వ్యాధులలో దీని ఉపయోగం ఎక్కువ.

వెల్లుల్లి, తెలకపిండి, బొప్పాయి కాయ వంటివి కూరలలో వేసుకొని తింటే బాలింతలకు పాలు పడతాయి. మేకపాలతో వండి, నేతతిలో దోరగా వేయించి, లేహ్యంగా చేసుకొని తింటే ధాతుపుష్ఠ, లైంగిక శక్తి పెరుగుతాయి.

వేడివేడి బూడిదలో వెల్లుల్లి ఉంచి (కుమ్ములో పెట్టి ఉడికించి) తింటే మొలలు తగ్గుతాయి. గర్భాశయ వ్యాధులన్నింటిలోను మంచిది. ●

**గమనిక :** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' ఉమా మహేశ్వర రావు ఫోన్ నెం. : 94402 86854

**పల్లెసృజన వారికి,**

'పల్లెసృజన' ద్వారా మన తెలుగు రాష్ట్రాలకు పరిచయమైన 'రిచా–2000' కంది విత్తనం చాలా మంచిది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. గత సంవత్సరం నేను పంట వేయటం జరిగింది. కాకపోతే ప్రకృతి పరిస్థితి మన చేతుల్లో లేక మొదటి సంవత్సరం కనక విత్తనం గురించి కొన్ని విషయాలను తెలుసుకోలేక పోయాము. ఇప్పుడు ప్రత్యక్షంగా చూడటంతో విత్తనం గురించిన పూర్తి అవగాహన వచ్చింది కాబట్టి గత సంవత్సరం చెయ్యలేని కొన్ని పనులు ఈసారి మాత్రం తప్పక పాటించి మంచి దిగుబడి సాధిస్తామన్న విశ్వాసం మాకుంది. విత్తనం గురించి ఎటువవంటి అపోహలు అవసరం లేదని నా అభిప్రాయం.

**– సీతారామయ్య,** గుంటూరు జిల్లా. ఫోన్ : 91333 33903.

ధన్యవాదాలు సీతారామయ్య గారు. మీలాంటి రైతుల అనుభవం భవిష్యత్‌లో రిచా కందులు విత్తబోయే రైతుకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది. భవిష్యత్తులో కూడా నేషనల్ ఇన్నోవేషన్ ద్వారా సేకరించి రైతులు అభివృద్ధి చేసిన కొత్త వంగడాలను మన తెలుగు రైతులకు పరిచయం చేసి అధిక దిగుబడులు సాధించేందుకు తప్పక ప్రయత్నిస్తాము. రైతుల క్షేమమే 'పల్లెసృజన' ఆశయం.
**– ఎడిటర్.**

**'పల్లెసృజన' ద్వారా రైతులకు తెలియజేయునది ఏమనగా,**

నేను గత సంవత్సరం 'రిచా–2000' కంది పంటను 'పల్లెసృజన' ద్వారా తెప్పించుకొని విత్తడం జరిగింది. అద్భుతమైన దిగుబడి నా వరకు ఎకరాకు 9 క్వింటాళ్ళకు పైగా వచ్చింది. గత సంవత్సరం విత్తనం మధ్యప్రదేశ్ నుండి రావటం కొద్దిగా ఆలస్యమైనా ఈ దిగుబడి వచ్చింది. సరియైన సమయం (జులై నెల ఆఖరు లోగా) విత్తుకుంటే ఇంకా మంచి దిగుబడి సాధించవచ్చు. ఈ విత్తనాన్ని అమ్ముకోకండి, వచ్చే సంవత్సరం అందరు రైతులు వినియోగించుకునేలా చూడండి అని వీరరాఘవ రెడ్డి గారు నాతో అన్నారు. కానీ విత్తనం వేసే సమయం ఇంకా చాలా రోజులు ఉండటంతో నేను నా ఆర్థిక అవసరాల దృష్ట్యా మార్కెట్లో విక్రయించటం జరిగింది. గత సంవత్సరం మార్కెట్‌లో కందుల విలువ రూ. 6,000/– నుండి రూ. 6,500/– వుండగా నా కందులు రూ. 6,300/–లు ధర పలికింది. నేను పప్పు కూడా చేసుకుని మా ఇంట్లో ఉపయోగిస్తున్నాము. పప్పు రుచి చాలా బాగా వుంది. ఈ విత్తనం దేశీ విత్తనం కావటం వల్ల మార్కెట్ ధర కూడా బాగానే వచ్చిందని అనుకుంటున్నాను. ముఖ్యంగా రైతులు ఈ రిచా కందికి ఒక పని తప్పక చేయాల్సి వుంది. మొక్క ఒకటి – రెండు అడుగులు పెరిగిన తర్వాత నుండి మొక్క పైన చివుర్లను కత్తిరించినట్లయితే మొక్క బాగా రెమ్మలు వేసి ఎక్కువ దిగబడి తప్పకుండా వస్తుంది. అలా కత్తిరించటం (ప్రూనింగ్) పంట మొత్తం మీద 2–3 సార్లు చేస్తే చాలు. అలా చెయ్యనట్లయితే మొక్క అత్యంత పొడవుగా పెరుగుతుంది, రెమ్మలు లేకపోవటం వల్ల దిగుబడి కూడా తక్కువ వచ్చే అవకాశం వుంది. ఇది నేను అనుభవ పూర్వకంగా గమనించిన విషయం.

**– భూపతి రెడ్డి,** సిద్ధిపేట జిల్లా. ఫోన్ : 99510 52044.

ధన్యవాదాలు భూపతి రెడ్డి గారు, మీ అమూల్యమైన సలహాలతో ఈ సంవత్సరం 'రిచా–2000' కంది విత్తనం వేస్తున్న రైతులు అత్యధిక దిగుబడులు సాధిస్తారన్న విశ్వాసం మాకు కలిగింది. ప్రకృతి కూడా రైతులకు సరియైన సమయంలో వర్షాలు అందించాలని కోరుకుంటున్నాము. మీ సలహాలను రైతులకు మాకున్న పరిధిలో తప్పక తెలియజేస్తాము. **– ఎడిటర్.**

వీరరాఘవ రెడ్డి గారికి,

గత సంవత్సరం మన 'పల్లెసృజన' పత్రిక ద్వారా వెలుగులోకి వచ్చిన 'సుల్కానియా సజ్జ' విత్తనాలు తెప్పించుకుని నా మామిడి తోటలోని సాళ్ళ మధ్యలో వెయ్యటం జరిగింది. ఈ పంటను చూసిన ప్రతి రైతు ఈ విత్తనం ఎక్కడిదండీ విచిత్రంగా కంకి వచ్చింది అని ఆశ్చర్యపోయేలా ఒక్కో కంకి రెండున్నర అడుగులకు పైగా వచ్చింది. ఇంత మంచిదా అని నేను కూడా సంతోషిస్తున్న సమయంలోనే ప్రకృతి దయ లేమి వల్ల అధిక వర్షాలకు గింజలు పట్టే సమయంలోనే పంటంతా కుళ్ళిపోయింది. నాలాగే ఎంతో మంది రైతులకు కూడా ఇలాగే జరిగి ఉండే అవకాశాలు ఎక్కువ. కాబట్టి విత్తనాన్ని సేకరించలేక పోయాము. కానీ, పంట మాత్రం అద్భుతం అనిపించింది. కాబట్టి దయచేసి ఈ సంవత్సరం కూడా 'సుల్కానియా సజ్జ' విత్తనాలు తెప్పించవలసిందిగా కోరుతున్నాను. **– వెంకటేష్ ప్రసాద్,** విజయవాడ, ఫోన్: 9000148888.

తప్పకుండా తెప్పించి ఇస్తాము వెంకటేష్ ప్రసాద్ గారు. ఈ పంట మన తెలుగు రాష్ట్రాల వాతావరణంలో కూడా కంకి పెద్దగానే వచ్చిందని నిరూపితమైంది కాబట్టి ఎక్కువ మంది రైతులు ఈ సజ్జ రకాన్ని పండిస్తారని ఆశిస్తున్నాం. **– ఎడిటర్.**

పల్లెసృజన

www.pallesrujana.org

# అమ్మకానికి సిద్ధంగా వున్న రైతుల కోసం రైతుల ఇన్నోవేషన్లు

## మహిపాల్ కల్టివేటర్



సామాన్య రైతులకు అందుబాటులో వుండే ఈ "మహిపాల్ కల్టివేటర్" తో ఇక ప్రతి చిన్న రైతూ తన సేద్యాన్ని ఇతరులపై ఆధారపడకుండా చేసుకునే వీలుతో పాటు ఇతరులకు కిరాయికి అందిస్తూ ఉపాధి పొందవచ్చు. ఇప్పటికే దేశం మొత్తంమీద వెయ్యికి పైగా యంత్రాలు అమ్మబడినవి. ఒక హెక్టారు పొలాన్ని రెండున్నర గంటల్లో కేవలం మూడున్నర లీటర్ల డీజిల్‌తో సేద్యం చేయవచ్చు. వరుసల మధ్య 2 అడుగుల వెడల్పు కలిగిన ప్రత్తి, కంది, మిరప, చెఱకు లాంటి పంటలలో అంతర సేద్యాలకు మరియు అన్ని రకాల పండ్ల తోటల్లో కలుపు తీయటానికి అనువైనది. రైతు తన అవసరాన్ని బట్టి 4 మరియు 5 హార్స్ పవర్ శక్తి గల కల్టివేటర్లుగా లభిస్తుంది.

## సులభంగా నారు నాటే పరికరం క్విక్ ప్లాంటర్



నర్సరీనుంచి సేకరించిన మొక్కలు భూమిలో త్వరగా, ఒకే లోతులో నాటడానికి ఉపయోగ పడేదే "క్విక్ ప్లాంటర్". మల్చింగ్ పద్ధతిలో 30 మంది చేసే పనిని, మల్చింగ్ లేకుండా 20 మంది చేసే పనిని ఈ క్విక్ ప్లాంటర్‌ను వినియోగిస్తే ముగ్గురు మనుషులతో చేయవచ్చు. దీని వలన మొక్కలు పాడవకుండా బలంగా నాటబడి ఆరోగ్యంగా పెరుగుతాయి. ఈ పరికరం ప్రత్తి, టమోట, మిరప, వంకాయ లాంటి చ్నిన మొక్కలు నాటడానికి అద్భుతంగా ఉపయోగ పడుతుంది.

## బహుళ ప్రయోజనాల విత్తనం గొర్రు



రైతులకు నానాటికీ పెరుగుతున్న కూలీల భారాన్ని తగ్గించే ఈ పరికరంతో విత్తనం వేయటం, ఎరువులు వేయటం, వేసిన విత్తన సాళ్ళను మూయటం (గుంటక) పనులను ఒకేసారి చేయవచ్చు. ఇద్దరు వ్యక్తులు లేదా ఒక జత ఎద్దులతో ఈ పరికరంతో దాదాపు అన్ని రకాల విత్తనాలు వేసుకోవచ్చు. విత్తనం ఖర్చు 80 శాతం వరకు మిగులుతుంది. దిగుబడి కూడా పెరుగుతుంది.

## స్టాప్ జెమిని వైరస్






**మిరప పైరును ఆశించే ఆకు పై ముడత, క్రింది ముడత (త్రిప్స్, మైట్స్), తెల్లదోమ, పచ్చ దోమ, నసం పీల్చే పురుగుల నివారణి, పూత అధికంగా వస్తుంది, పిందె రాలకుండా చేస్తుంది.**

మిరప పంటను విపరీతంగా నష్ట పరుస్తున్న ఆకు ముడత తెగులు అయిన 'బొబ్బర', 'జెమిని వైరస్' లను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న ఏకైక పురుగు మందు. అంతే కాక పూత అధికంగా వచ్చేలా చేస్తుంది, పిందె రాలనివ్వదు. కేవలం వారం రోజుల్లోనే పంటపై గుణాన్ని చూపిస్తుంది.

__పరికరాలు కావలసిన వారు సంప్రదించండి :__

**బి. సుభాష్ చందర్, ఫోన్ : 9652801700**

PALLE SRUJANA Telugu Bi-monthly May - June 2021 RNI No. TELTEL 2012/74620

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే



పల్లెసృజన చందాదారులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.

Pay by "Phone Pe" to 9866 00 1678

PhonePe

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-27111959, సెల్ : 8125799904, 9866 00 1678
E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org

లేదా నేరుగా ఈ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయండి.

మీ చిరునామాను స్పష్టంగా మాకు వ్రాసి పంపండి లేదా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.

M/s Pallesrujana, Canara Bank, Sainikpuri, Secunderabad.
SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023

లేదా 'ఫోన్ పే' చెయ్యాలనుకున్న వారు 9866 00 1678 నెంబరుకు పంపి మీ చిరునామా ఎస్ఎంఎస్ లేదా వాట్సయాప్‌లో పంపండి.

చందా వివరాలు

| వివరములు | వ్యక్తిగతం |
|---|---|
| రెండు సంవత్సరాలకి | 400/- |
| ఐదు సంవత్సరాలకి | 1,000/- |

QR code for Phone Pe
Scan & Pay Using PhonePe App

Narendra Grafix. Ph.: 8125799904